

స్థానిక ఎన్నికల్లో జోరు కొనసాగించాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీ మన పరకాల నుండే వచ్చిందని, స్థానిక ఎన్నికల్లో కూడా మెజార్టీని కొనసాగించాలని ఎమ్మెల్యే రేవూరి అన్నారు. అణగారిన వర్గాలకు ఉపయోగపడేలా సమగ్ర కుల గణన కార్యక్రమం ఉంటుందని, కొంతమంది నాయకులు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ చూపకున్నా మీసాలు మెలేస్తున్నారని, అధిక మెజార్టీ ఇచ్చిన మనం ఎన్నిసార్లు మీసాలు తిప్పాలని అన్నారు. నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్త నాయకులని దారిలో పెట్టగలడు అని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. మండల అధ్యక్షులు మేల్కొని స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలని సూచించారు. పరకాలలో గ్రేడ్ సిస్టం కొనసాగుతుందన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు సీఎంను ఆహ్వానించి భూములు కోల్పోయిన రైతులకు 100 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి సౌజన్య,కొండేటి కొమురారెడ్డి, ప్రొఫెసర్ గాదె దయాకర్, ధూపకి సంతోష్, వీరమ్మ, ఆకుల రుద్ర ప్రసాద్, కూసం రమేష్, మర్రి క్రాంతి, శివ, నాగరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

పలు గ్రామాల్లో సర్వేను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నర్సంపేట

సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములై ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఉకల్ హావేలి గ్రామంలో, నర్సంపేట మండలం పాత మగ్దుంపురం గ్రామములో, చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో, పర్వతగిరి మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు గణకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయడంపై ఆరా తీశారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సక్రమంగా నింపుతున్నారా లేదా అని ఫారాలను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. వారికి అర్థం అయ్యేలా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి జాబితాను రూపొందించాలన్నారు. రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారన్నారు. జిల్లాలోని 3అర్బన్ (జీడబ్ల్యూ ఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీ లు), 11మండలాల్లోని మొత్తం సుమారు 2లక్షల64వేల ఇండ్ల సర్వే నిర్వహణకు 1841 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసి సర్వే నిర్వహణకు 1841మంది ఎన్యూమరేటర్లును నియమించామన్నారు. రిజర్వ్‌లో 184మందిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. పర్యవేక్షణకు 184 మంది, రిజర్వ్‌డ్ లో 20 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ సర్వే నోడల్ అధికారి రామిరెడ్డి, సీపీఓ గోవిందరాజన్, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కుల గణన సర్వేను ప్రతీ ఎన్యుమరేటర్ సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి సూచించారు. మండలంలోని పర్వతగిరి గ్రామపంచాయతీ వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా ఎన్యుమరేటర్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి,జెడ్పీ సీఈఓ రాంరెడ్డి పాల్గొని కుల గణన సర్వే గురించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ బుధవారం నుండి 3 రోజులు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటించి ఇంటి యజమాని వివరాలు సేకరించి, 9వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ప్రణాళిక అదికారి గోవిందరాజన్, ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్, తహశీల్దార్ టి. వెంకట స్వామి, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఎన్యూమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థాయి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివోఏలు, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పర్వతగిరి గ్రామపంచాయతీ పరిధిలో కుటుంబ సర్వేలో పూర్తి వివరాలను సేకరించాలని ఎంపీడీఓ శంకర్ నాయక్, తహశీల్దార్ టి వెంకటస్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ రామస్వామితో కలసి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఓ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొని సరైన సమాచారం అందించాలని కలెక్టర్ సత్యాశారద అన్నారు. బుధవారం మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలో కులగణన సర్వే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని కులగణన గురించి వివరించారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం పక్కా సమాచారం అధికారులకు ఇవ్వాలని తెలిపారు. కుటుంబంలో ఒక్కరూ వుంటే సరిపోతుందని,ఈ సర్వేలో ప్రజలు భాగస్వాములై ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని కోరారు.చెన్నారావుపేట మండలం లో కులగణన సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ పరిశీలించారు. మండలంలోని ఖాదర్ పేట,అమీనాబాద్ గ్రామాలలో కుల గణన సర్వేలో అధికారులు చేస్తున్న పనితీరును పరిశీలించారు. గ్రామాలలోని ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శులు నిట్టు, జ్యోతి పాల్గొన్నారు.

గీసుగొండ : మండలంలోని ఊకల్ హవేలి గ్రామంలో కులగణనపై నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ఒక ఇంటికి వెళ్లి ఇంటింటి సర్వే ఏ విధంగా చేయాలో ఎన్యుమేటర్లకు సలహా సూచన చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాం రెడ్డి తహసిల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ కృష్ణవేణి,ఎంపీఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఎన్యుమేటర్లు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మండలంలోని గ్రామ గ్రామాన అధికారులు వెళ్లి డోర్ స్టిక్కర్లను అంటించి అవగాహన కల్పిస్తున్నారు. మండల కేంద్రంలోని కుటుంబాలను తాసిల్దార్ ముప్పు కృష్ణ, సిబ్బంది కలిసి అవగాహన కల్పించి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

సంగెం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు గ్రామాలకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించి, వివరాలు తెలియజేయాలని మండల తహసీల్దార్ రాజ్ కుమార్ అన్నారు. కాట్రపల్లి గ్రామంలో బుధవారం జరిగిన కులగణన అవగాహన గ్రామసభ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీలత, గ్రామ ప్రజలు చొల్లేటి మాధవరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, గాయపు మాధవరెడ్డి, మేకల దూడయ్య, స్వప్న కుమార్, మల్లారెడ్డి, రవి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు 'గురు షోటోకాన్' విద్యార్థులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా రంగశాయిపేట గురు షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు హరిప్రియ, భవ్య, లోచన్, హృదయ రోషన్, కాశీనాథ, వంశీ, నరసింహ, బాల మగన్, క్రాంతి కిరణ్‌లు వరల్డ్ కప్ కరాటే పోటీలకు సెలక్ట్ అయి ఈనెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు వెళుతున్న సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అకాడమీ చైర్మన్ మాస్టర్ ఊరుకొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ 33 దేశాలు పాల్గొంటున్న ఈ పోటీలలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. మా అకాడమీ విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించారని, ఇప్పుడు కూడా ఈ వరల్డ్ కప్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర పేరును నిలబెడతారని ఈ సందర్భంగా తెలిపారు. అంతర్జాతీయ కరాటే పోటీలకు వెళుతున్న సందర్భంగా సీనియర్ కరాటే మాస్టర్ గణపాక రవి, బైరి మహేందర్ చీకటి సమ్మయ్య, జనత పరపతి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

నామినేటెడ్ పదవుల కోసం కాంగ్రెస్ నేతల ఎదురుచూపులు

జాప్యంపై పార్టీ శ్రేణులు గుర్రు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్న తరుణంలో నేటికీ నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేయకపోవడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహంతో వున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలకమైన నామినేటెడ్ పదవులు పూర్తిస్థాయిలో భర్తీ చేయలేదు. పలువురికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మెన్ పదవులు దక్కినా, ముందు నుండి పార్టీకి సేవ చేసిన నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం నేటికీ ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 'కుడా' ఛైర్మెన్‌ను మాత్రమే నియామకం చేశారు. పలు మార్కెట్ కమిటీలను ప్రకటించినా, కీలకమైన వరంగల్ ఎనుమాముల మార్కెట్ కమిటీని నేటికీ నియమించలేదు. ఉమ్మడి జిల్లాలో గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌ల పోస్టులను సైతం భర్తీ చేయలేదు. 'కుడా' ఛైర్మెన్‌ను నియమించినా, పూర్తిస్థాయి కమిటీని నియమించలేదు. డైరెక్టర్ పోస్టుల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా సేవ చేస్తున్న వారిని విస్మరిస్తున్నారన్న చర్చ పార్టీలో జరుగుతుంది. 'కుడా' పాలకవర్గాన్ని నియమిస్తే చాలా మంది కాంగ్రెస్ నేతలను డైరెక్టర్ పదవుల్లో భర్తీ చేసే అవకాశముంది. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి 'కుడా' ఛైర్మెన్ పదవి దక్కింది.

సీనియార్టీకి గుర్తింపేది..?

శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ నేతలకు పలువురికి నామినేటెడ్ పదవులు దక్కినా మరికొందరికీ నేటికీ పదవులు రాలేదు. దీంతో ఆ



నేతలు తమ అనుచరుల వద్ద తీవ్ర నిరాశ, నిస్పృహలను వ్యక్తం చేస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ ఆ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్‌కు ఎలాంటి పదవిని ప్రభుత్వం ఇవ్వలేదు. అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మైనార్టీ నేతలు ఆయూబ్ తదితరులు నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ ఆనంద్ మోజెస్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు నామినేటెడ్ పదవులను ఆశిస్తున్నా నేటికీ వారికి ఎలాంటి అవకాశాలు దక్కలేదు. శాసనసభ ఎన్నికల్లో వీరంతా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఆమె భర్త ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు తదితరులు సైతం నామినేటెడ్ పదవులను ఆశిస్తున్నారు. డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట నియోజకవర్గాల్లోనూ పలువురు సీనియర్లు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. భూపాలపల్లి, పరకాల, జనగామ నియోజకవర్గాల్లో సీనియర్ నేతలు దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న నేతలున్నారు. వీరందరూ నామినేటెడ్ పదవుల భర్తీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జనగామ, పరకాల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు బహిర్గతమైన విషయం విదితమే. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీలో ఆలస్యమైతే మరిన్ని విభేధాలు రచ్చకెక్కే అవకాశం లేకపోలేదు. దీంతో పార్టీ పరువు బజారున పడే పరిస్థితి వుందని సీనియర్ నేతలు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ముందే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తే బాగుంటుందని పలువురు సీనియర్లు అభిప్రాయ పడుతున్నారు.

'పొంగులేటి' దృష్టి సారించాలి..

ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇన్‌ఛార్జి మంత్రిగా వున్నందునా స్థానిక కాంగ్రెస్ నేతల మధ్య వున్న వివాదాలను పరిష్క రించడమే కాకుండా నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి సారించాలని సీనియర్ కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. నియోజకవర్గాల్లో ప్రధానంగా పరకాల, జనగామ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గొడవలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. అంతే కాకుండా పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్ నేతలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టాలని ఇందుకు మంత్రి 'పొంగులేటి' చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

మూడేండ్లలో మామునూరు విమానాశ్రయం

రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ఆమోదం

ఎంపి డాక్టర్ కడియం కావ్య

'భద్రి' ప్రక్షాళన : మేయర్ గుండు సుధారాణి

18న వరంగల్‌కు సీఎం రాక : నాయిని

విమానాశ్రయానికి త్వరలో శంకుస్థాపన : కెఆర్ నాగరాజు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మామునూరు ఎయిర్‌పోర్ట్ మూడేళ్లలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బుధవారం సాయంత్రం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాజాగా హైద్రాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గారి నేతృత్వంలో వరంగల్ నగర అభివృద్ధిపై జరిగిన చర్చ, నిర్ణయాలను వివరించారు. మామునూరు విమానాశ్రయానికి 950 ఎకరాల భూమి అవసరముండగా, ప్రస్తుతం 693 ఎకరాల భూమి ఏయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆధీనంలో వుందన్నారు. మరో 253 ఎకరాల భూమి అవసరముందన్నారు. శంషాబాద్‌కు 150 కిలోమీటర్లలోపు వాణిజ్య పరమైన విమానాశ్రయం వుండకూడదని గతంలో జిఎంఆర్ సంస్థ పెట్టిన నిబంధన నుండి మామునూరు ఏయిర్‌పోర్ట్‌ను మినహాయించినట్లు ఎంపి తెలిపారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ఆమోదం

కాజీపేటలో రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్‌ను రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్‌గ్రేడ్ చేయడానికి ఆమోదం లభించినట్లు ఎంపి డాక్టర్ కడియం కావ్య తెలిపారు. 'అమృత్' కింద వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్‌లను ఆధునికీకరించనున్నట్లు చెప్పారు.

భూపాలపల్లి రైల్వే లైన్‌కు కృషి

భూపాలపల్లి రైల్వే లైన్‌కు సంబంధించి పార్లమెంటు సమావేశాలకు ముందే రైల్వే మంత్రిని ఎంపీలను, ఎమ్మెల్యేలతో కలిసి కృషి చేయనున్నట్లు ఎంపి ఒక ప్రశ్నకు వివరణనిచ్చారు. ధర్మసాగర్ మండలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సైనిక్ స్కూల్‌ను పాత పద్ధతిలోనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి కోరినట్లు చెప్పారు.నష్కల్-హసన్‌పర్తి, నష్కల్-చింతలపల్లి మధ్య బైపాస్ రైల్వే లైన్‌ల ఏర్పాటు విషయంలో రైతులు పెద్ద ఎత్తున భూములను కోల్పోయే అవకాశమున్నందునా వీటిని పున:పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని రైల్వే ఉన్నతాధికారులను కోరినట్లు చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో జాతీయ రహదారులతో 7 గ్రామాలు సగానికి సగం విభజించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి మరణిస్తున్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేలా ఈ 7 గ్రామాల్లో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు.

'భద్రి' ప్రక్షాళన .. : మేయర్ గుండు సుధారాణి

భద్రకాళి చెరువును ఖాళీ చేసి పూడికను తొలగించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లో ఇన్‌ఛార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గత 30 ఏండ్లుగా భద్రకాళి చెరువులో పూడిక తీసిన దాఖలాలు లేవన్నారు. గతంలో భద్రకాళి చెరువు నీటిని తాగునీటికి వినియోగించుకున్నామని, ప్రస్తుతం ధర్మసాగర్ రిజర్వాయర్ నీటిని మాత్రమే తాగునీటికి వినియోగించుకుంటున్నందునా భద్రకాళి చెరువులోని నీటిని వెంటనే ఖాళీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తద్వారా పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించి చెరువును శుభ్రపరచి వర్షపునీరు, వరద నీరు మాత్రమే నిల్వ వుండేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. దీంతో భూగర్భ జలామట్టం నగరంలో పెరుగుతుందన్నారు. బొందివాగు నుండి వచ్చే వరద చెరువులో చేరేలాగునా, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.158 కోట్లు మంజూరయ్యాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్‌లోనే విద్యుత్, తాగునీటి సరఫరా, ఎస్‌టిపి, స్కాడా, కమ్యూనికేషన్ తదితర పైప్‌లన్నీ వెళ్లేలా డిపిఆర్ సిద్ధమవుతుందన్నారు. ఇప్పటికే సంబంధిత కంపెనీ సర్వే ప్రారంభించిందన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించారన్నారు.

18న సిఎం రాక.. : ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఈనెల 18న సీఎం రేవంత్‌రెడ్డి నగరానికి వచ్చే అవకాశముందని, ఇందులో భాగంగా కాళోజీ కళాక్షేత్రంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొత్త వరంగల్ నగరాన్ని చూడబోతున్నారన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో వున్నారన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించి 70 శాతం డిపిఆర్ పూర్తయ్యిందన్నారు.

విమానాశ్రయ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన : ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన జరుగనుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు తెలిపారు. హైద్రాబాద్ సమావేశంలో విమానాశ్రయం, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాలతోపాటు మాస్టర్ ప్లాన్‌పై చర్చ జరిగిందన్నారు. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి అవసరమైన భూములను ఇచ్చే రైతులకు అవసరమైతే భూమికి భూమి, లేదంటే నష్ట పరిహారాన్ని నగదు రూపంలో ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే చారిత్రాత్మకమైనదని ప్రజలందరూ పాల్గొని అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు సత్యశారద, పి. ప్రావీణ్య, కమిషనర్ అశ్విని తానాజీ వాంఖడే తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

జీపీ కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య

నవతెలంగాణ-వరంగల్

జీపి కార్మికులకు మల్టీ పర్పస్ విదానాన్ని రద్దు చేయాలని జీపీ కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ వేతనాలు అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీపీ కార్మికులు గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా వీధిలైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనులలో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు లేకుండా ఆరోగ్యాలకు హానీ కలగకుండా ప్రజలకు సేవలు అందిసుండగా వారికి ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న నేటికీ పని భద్రత కల్పించకపోగా శ్రమకు తగ్గ ఫలితం వేతనం ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికులను పెండింగ్ వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం హయాంలో తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పెండింగ్ వేతనాలు కానీ కనీస వేతనాలు అమలు చేయడంలో విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు. పని భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాదబీమా సౌకర్యాన్ని కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నల్ జల్ మిత్ర పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా 12,700 గ్రామాల్లో 13,102 మందిని విలేజ్ వాటర్ అసిస్టెంట్లను కొత్తగా నియమించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల బాధలను అర్థం చేసుకొని తక్షణమే చెల్లించాలని కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ జయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అశోక్, రాజేందర్, ఉస్మాన్, రమేష్, సాయిలు, ఉపేంద్ర యాకమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ఓల్లేనరసయ్యపల్లె గ్రామంలో బుధవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన కదులు లింగయ్య ఇంటిముందు పీడీఎస్ బియ్యం ఉన్నాయని తెలిసి అక్కడికి వెళ్లగా పోలీసులను చూసి అక్కడ ఉన్న ఒక వ్యక్తి పారిపోయేందుకు యత్నించారు. అతన్ని పట్టుకొని విచారించగా మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన అతని పేరు తూర్పటి కుమార్ అని, అతని వద్ద ఏడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం దాదాపు రూ.18వేల విలువ కలగిన బియ్యాన్ని స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు.

నేడు వర్ధన్నపేటలో మంత్రుల పర్యటన

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణంలో గురువారం అమత్ 2.0పథకం కింద వాటర్ ట్యాంకుల శంకుస్థాపనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు కానున్నట్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ తెలిపారు. వాటర్ ట్యాంకుల శంకుస్థాపన అనంతరం వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేయనున్న బహిరంగసభ ఏర్పాట్లను బుధవారం పోలీసులు, కాంగ్రెస్ నాయకులు స్థలాన్ని పరిశీలించారు.

8 నెలలుగా వేతనాలు లేని 'మెప్మా' ఆర్పీలు

సమగ్ర కుటుంబ సర్వే చేయమని నిరసన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



'మెప్మా'లో గత 15-16 ఏండ్లుగా పని చేస్తున్న రిసోర్స్ పర్సన్లు సమగ్ర కుటుంబ సర్వేను చేయమని నిరసనకు దిగారు. బుధవారం హన్మకొండ కలెక్టరేట్‌లో రిసోర్స్ పర్సన్లు పెద్ద సంఖ్యలో వచ్చి జిల్లా కలెక్టర్‌ను కలిసే ప్రయత్నం చేశారు. కలెక్టర్ లేకపోవడంతో అడిషనల్ కలెక్టర్‌కు మెమరాండం ఇచ్చి వెళ్లారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ'తో పలువురు ఆర్పీలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రేటర్ వరంగల్ నగరంలో ఆర్పీలమైన మమ్మల్ని ప్రతి పనికి ఉపయోగించుకొని కేవలం రూ.6వేల వేతనాన్ని మాత్రమే ఇస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కరోనా సందర్భంలో ఇంటింటి సర్వే, స్వచ్ఛ సర్వేక్షణ్, బూత్ లెవల్ ఆఫీసర్ తదితర పనులతోపాటు చివరకు కుక్కలకు వ్యాక్సినేషన్‌కు సైతం మమ్మల్నే వినియోగించుకుంటున్నారని వాపోయారు. తొలుత నగర దీపికలుగా పని చేయడం ప్రారంభించిన మేము డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణాలు ఇప్పించడం, రికవరీ చేయడం, రికార్డులు మెయింటెయిన్ చేయడం, స్త్రీనిధి రుణాలు ఇప్పిండం వంటి పనులు చేశామని, రికార్డులు రాసినందుకు తొలుత రూ.30 ఇచ్చేవారని, నాడు సిఐటియు నేతృత్వంలో పోరాటం చేయగా నెలకు రూ.4 వేల వేతనం లభించిందన్నారు. అనంతరం బిఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవితను కలిసి మా గోడు వెళ్ల బోసుకుంటే వేతనాన్ని రూ.6 వేలకు పెంచారన్నారు. ఈ నిరసనలో భాగంగా క్షేత్రస్థాయిలో వారు పడుతున్న గోడును వెళ్లగక్కారు.

8 నెలలుగా వేతనాలు లేవు..

గ్రేటర్ వరంగల్ నగరంలో 'మెప్మా'లో 550 మంది రీసోర్స్ పర్సన్‌లుగా పనిచేస్తున్నారు. గత 8 నెల లుగా వేతనాలు ఇవ్వడం లేదు. ఎప్పుడు వేతనాలు వచ్చినా సంబంధిత మహిళా సమాఖ్య ఖాతాల్లో పడితే, ఆ కార్యవర్గం తీర్మానం చేసి రీసోర్స్ పర్సన్‌లకు వేతనాలు చెల్లిస్తుంది. నేరుగా రీసోర్స్ పర్సన్ లకు వేతనాలను ప్రభుత్వం ఇవ్వడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

రూ.15-20 వేలివ్వాలి : ధనియాల సునీత (రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు)



నెలకు రూ.15 వేల నుండి రూ.20 వేల వేతనం ఇవ్వాలి. క్షేత్రస్థాయిలో ప్రతి పని మేమే చేస్తున్నాం. అయినా మాకు గుర్తింపు లేదు. సమగ్ర కుటుంబసర్వేలో మమ్మల్ని వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకున్నా, అధికారులు మమ్మల్నీ ఈ సర్వేలో వినియోగించుకోవాలని ప్రయత్నించడం సరైంది కాదు. ఇందుకు నిరసనగానే ఈ సర్వే మేం చేయమని చెప్పడానికే కలెక్టర్‌ను కలవడానికి వచ్చాం.

తీవ్ర పని ఒత్తిడి : చిట్యాల నవీనా, రీసోర్స్ పర్సన్



క్షేత్రస్థాయిలో మాపై తీవ్ర పని ఒత్తిడి పెంచారు. నగరంలో ప్రతి పనిని మేమే చేస్తున్నాం. అయినా వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదు. ఎన్నికలకు సంబంధించి బూత్ లెవల్ అధికారిగా మాతోనే పనులు చేయిస్తున్నారు. చివరకు కుక్కలకు వ్యాక్సిన్స్ కూడా మేమే చేయాల్సి వస్తుంది. ఇంత పని చేయించినా సరైన వేతనం ఇవ్వకపోగా, సకాలంలోనూ ఇవ్వడం లేదు. నేరుగా వేతనాలు మాకు అందించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం నవంబర్ 07, 2024



పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-దామెర

దామెరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ జిల్లా డీఎంహెచ్ ఓ అప్పయ్య తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ స్టోర్‌లోని మందులను పరిశీలించారు. రికార్డులను ఇమ్యులైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో హాజరైన పేషంట్లతో మాట్లాడారు. ఆస్పత్రి వైద్య సేవలు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు డ్యూ లీస్ట్ ప్రకారం అందరికీ తెలియజేసి 100శాతం పిల్లలకి గర్భిణీ స్త్రీలకు వ్యాక్సిన్లు ఇవ్వాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలతో గర్భిణీస్త్రీల నమోదు పరీక్షలు పోషణ టీకాలు సంబంధించి సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఊరుగొండ, లాదెళ్ల గ్రామాలలో గల ఆరోగ్య ఉప కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. కోగీలవాయి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పల్లె దావకాన వైద్యాధికారులు డాక్టర్ వనజ, డాక్టర్ రాధా, శాంతి ప్రియ, పిహెచ్ఎన్ లీల, హెల్త్ సూపర్వైజర్ శ్రీకాంత్, భాగ్యలక్ష్మి, విప్లవ కుమార్ పాల్గొన్నారు.



బోర్ బ్లాస్టింగ్‌ను నియంత్రించాలి

తహసిల్దార్‌కు మెమోరాండం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గుట్టలలో మోతాదుకు మించి చేపడుతున్న బోర్ బ్లాస్టింగ్‌లను వెంటనే నిలిపివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కాంగ్రెస్ యూత్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు బడుగు అశోక్ అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం తహసిల్దార్ కాల్వల సత్యనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాందారిపేట శివారులో ఉన్న క్రషర్ యజమానులు అనేక సంవత్సరాల నుండి గుట్టలలో బోర్ బ్లాస్టింగ్‌లు చేపడుతుండడంతో సమీపంలోని ఇండ్లు, దేవాలయాలు, వాటర్ ట్యాంకులు బీటలు వారి పగుళ్ల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బోర్ బ్లాస్టింగ్‌లను నిలిపివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, మాజీ ఎంపిటిసి నిమ్మల రమేష్, నాయకులు బండారి పైడి పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పీచర విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-వేలేరు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన 14ఏండ్లలోపు బాలికల కబడ్డీ పోటీల విభాగంలో మండలంలోని పీచర జెడ్పీహెచ్ఎస్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు జె రేణుక, బి అస్మిత రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఈ నెల 7న భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్టు తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ బి రాజ్ కుమార్ అభినందించారు.



తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని నాగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తైక్వాండో పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసంతి, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

తెలంగాణ-ఆత్మకూరు

అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు సీఐ ఆర్ సంతోష్ తెలిపారు. నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మూడు రాజేందర్, నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాజేందర్ ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి అక్రమంగా గుడుంబా తరలిస్తుండగా స్థానిక పోలీసులు రెక్కీ నిర్వహించి మూడు రాజేందర్‌ను పెట్టుకున్నారు. ఇస్లావత్ రాజేందర్ పారిపోయినట్టు తెలిపారు. వారి నుండి 56 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

దామెరలో సమగ్ర ఇంటింటి సర్వే

నవతెలంగాణ దామెర

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మండలంలోని దామెర, ఊరుగొండ, వెంకటాపూర్, దమ్మన్నపేట, ఓబులాపూర్, సింగరాజుపల్లి, దుర్గంపేట , పులుకుర్తి, పసరుగొండ తదితర గ్రామాల్లో సర్వే చేశారు.

ఆత్మహత్యకు యత్నించిన విద్యార్థిని కాపాడిన ఎస్సై

నవతెలంగాణ-దామెర



చనిపోతానంటూ బెదిరింపులకు పాల్పడిన విద్యార్థిని కాపాడిన సంఘటన దామర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగినది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామెర గ్రామానికి చెందిన సానబోయిన యువరాజ్ (15) వరంగల్ పున్నేలు ఏకశిలా రెసిడెన్షియల్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చి తిరిగి హాస్టల్ కి వెళ్లడం ఇష్టం లేదని ఇంట్లో తల్లిదండ్రులతో గొడవ పడి హాస్టల్‌కి పంపితే తాను చనిపోతాను అంటూ ఇంట్లో నుండి పారిపోయి తన వద్ద ఉన్న సెల్‌లో తన తండ్రికి వాట్సాప్‌లో మందు డబ్బాతో ఉన్నా ఫోటోను పంపించాడు. వెంటనే విద్యార్థి తండ్రి కృష్ణ దామర ఎస్సై కొంక అశోక్ విషయం తెలుపగా ఎస్సై లోకేషన్ గుర్తించి సిబ్బందితో వెళ్లి పోలీస్‌స్టేషన్ తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సై, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నిరంతరం పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన నవచేతన (విశాలాంధ్ర) పుస్తక ప్రదర్శనను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని, ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం అభినందనీయమని అన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి కావ్య కోరారు. నవచేతన బుక్‌హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన సందర్భంగా 10 నుండి 30 శాతం వరకు అన్ని రకాల పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నామని, ఈ ప్రదర్శన ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, డాక్టర్ ఎండి. నజీర్, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, బుక్‌హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్, పెగడపల్లి, నాగారం, హసన్‌పర్తి, అనంతసాగర్ గ్రామాలలో ప్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో, పెంబర్తి, జయగిరి, మడిపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతును రాజును చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్‌గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తుందని తెలిపారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,డైరెక్టర్ జాడి రాజీవ్‌గాంధీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్‌లు గోపాల్‌రెడ్డి, రాజేష్, ఉదయ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, సంపత్‌యాదవ్, వట్టే శ్రీనివాస్‌రెడ్డి, చిర్ర విజయ్ కుమార్, జోర్కపూల, రామంచ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సన్నరకం ధాన్యం బోనస్ విషయంలో ఆపోహలొద్దు

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి



సన్న రకం ధాన్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ విషయంలో ఎలాంటి అపోహలొద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. వరి కోతలు, ధాన్యం గురించి స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరబోసిన ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం గురించిన వివరాలతో పాటు సుమారుగా ఎంత ధాన్యం రానుందనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్న దొడ్డు రకం ధాన్యం ఎంత మేరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సన్న రకం ధాన్యం బోనస్ అంశాన్ని గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దానిపై కలెక్టర్ వివరణ ఇచ్చారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎక్కువ శాతం సన్న రకం దాన్యం వస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన అనంతరం దాన్యాన్ని వెంటనే తరలించేందుకు మిల్లుల ట్యాగింగ్ తో పాటు, గోదాంల ట్యాగింగ్ కూడా చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా వందకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడీ క్లీనర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ. 500లు ఓపీఎంఎస్ ట్యాబ్ ఎంట్రీ అయిన వెంటనే సంబంధిత రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో కమలాపూర్, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో చాలావరకు వరి కోతలు పూర్తయ్యాయని, ఈ మండలాల నుండే ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కుల గణన చేస్తున్న సర్వే ను పరిశీలించారు. తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ జగత్ సింగ్, వ్యవసాయ, డిఆర్డిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ప్రజలుసహకరించాలి

మున్సిపల్ కమిషనర్ అశ్వని తానాజీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ బాలసముద్రంలోని తన క్యాంపు కార్యాలయాన్ని సమీపంలోని సాయి రామ్ టవర్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రత్యేకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సాయి రామ్ టవర్స్ రెండు బ్లాకుల్లో 24 ఫ్లాట్స్‌లో నివాసం ఉంటున్న కుటుంబాలకు కులగణన షెడ్యూల్ తెలుపుతూ స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసి కమిషనర్ డాక్టర్ అశ్వనీ తానాజీ మాట్లాడుతూ ప్రజలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు వచ్చే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎంతో శాస్త్రీయంగా రూపొందించిన సర్వేకు సంబంధించిన 75 ప్రశ్నలకు ఆధారాలతో సమాధానం చెప్పాలని డాక్టర్ అశ్వనీ తానాజీ తెలిపారు. తమకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఇంటి యజమానులు ఇండ్లలో ఉండి సర్వే అధికారులుతో తమతమ పూర్తి సమాచారాన్ని నమోదు చేయించు కోవాలని ఆమే సూచించారు.ఈ కార్యక్రమంలో సాయిరాం టవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సదానందం నేత,మున్సిపల్ సిబ్బంది,సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజికఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామంలో కులగణ సర్వేను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 175 కుటుంబాలు ఒక్క బ్లాక్‌గా వర్గీకరణ చేసి ప్రతి పదిమంది ఎనిమినేటర్లు కు ఒక పరిశీలకుడు సూపర్వైజర్ గా సమాచారం సేకరించి రోజు 10 కుటుంబాలు సర్వే చేసి సమాచారం సేకరించాలని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని కంప్యూట రీకరణ చేసి ఈనెల 30వ తేదీ వరకు సర్వే పూర్తి చేయవలెనని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిల్లి వెంకట్ రెడ్డి,నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు.



ధర్మసాగర్ : సమగ్ర సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలములోని 19 గ్రామ పంచాయతీలలో 96 ఎన్యుమరెటర్స్ బ్లాక్‌లకు 96 మంది ఎన్యుమరెటర్స్ నియమించి సర్వే కొనసాగించడం జరిగిందన్నారు. మండలములోని ధర్మసాగర్,సాయిపేట గ్రామాలను సందర్శించడము జరిగినది. ఈ సందర్శనలో ఇంటి ఇంటి సర్వే చేస్తున్న వారికి తగు సూచనలు ఇవ్వడం చేశారు. అనంతరం ధర్మసాగర్, శాయిపేట, దేవనూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమలో ఎం.పి.డి.ఓ.,కె. అనిల్ కుమార్,ఎం.పి.ఓ,అఫ్జల్, ఏ.పి.ఓ సంపత్, ఏ.పి.ఎం.అనిత సమగ్ర కుటుంబ సర్వే ఎన్యుమ రెటర్స్ సూపర్ వైజర్స్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేలేరు : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను మండలంలోని గ్రామాలలో మండల స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. ఈ సర్వేలో భాగంగా ఎనిమరేటర్లు తేదీలు 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ చేస్తు ఇంటికి స్టిక్కర్లు వేయనున్నట్లు తెలిఆపరు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, ఎంపీ ఓ విమల,గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏఈపిఆర్ రూపవతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-సుబేదారి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియూ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు ,డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రకతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనులలో నిత్యం శ్రమిస్తూ ఉన్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు లేకుండా,ప్రజల ఆరోగ్యాలకు హాని కలగకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న నేటికీ పని భద్రత కల్పించకపోగా శ్రమకు తగ్గ ఫలితం వేతనం ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేదు ఇస్తున్నదే అతి తక్కువ వేతనం అవి కూడా నెల నెల రాక నెలల తరబడి పెండింగ్ పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికులను పెండింగ్ వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న ప్రధాన కార్యదర్శి యాకయ్య, మామిండ్ల రమేష్ ,కె యోసోబు, కే ఎలీషా, వెంకటేశ్వర్లు, శంకర్, ఐలమ్మ పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన బొట్ల మౌనిక తండ్రి మొగిలి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. మౌనిక తో పాటు 2009-10 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సందర్శించి మొగిలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగరిక, సుకన్య, అర్చన, కిషోర్, వినయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మసికె అశోక్ అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం మర ణించాడు. మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, మాజీ ఎంఎం టిసి గడిపే విజయ విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ సాంబరెడ్డి సందర్శించి అయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. రూ. 4నగదు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట నాయకులు నూనె కిరణ్, బత్తిని చిన్న తిరుపతి, మస్కి భాస్కర్, చంద్రమౌళి, దేవయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

గురువారం నవంబర్ 07, 2024

బాలలతో పనిచేయించడం నేరం

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్



నవతెలంగాణ- ములుగు

బాలలతో పనిచేయించడం నేరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాను సారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా జాకారం గ్రామ సమీపంలోని రాజరాజేశ్వర పత్తి మిల్లును సందర్శించి మహేందర్ మాట్లాడారు. ప్రపంచంలోని దాదాపు ప్రతి దేశంలో బాలకార్మికుల నిరోదించే చట్టాలు ఉన్నాయన్నారు. మన దేశంలో కూడా బాలకార్మిక వ్యవస్థ నిషేధ, నియం త్రణ చట్టాలున్నాయని, వాటిపై కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. పిల్ల లను బడికి పంపించాలని ,ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'బాల సదనం' బాలికలకు రక్త పరీక్షలు



నవతెలంగాణ - ములుగు

రాష్ట్రీయ బాల స్వస్థ్య కిషోర్ కార్యక్రమం అధ్వర్యంలో బుధవారం అనిమియా ముక్తి భారత్ లో భాగంగా బాల సదనం లోని బాలి కలకు ములుగు ప్రాథమిక పాఠశాలలో రక్త పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీలత బాలి కలకు రక్త పరీక్ష నిర్వహించి వారి హెచ్చి శాతం నమోదు చేసున్నారు. డాక్టర్ మల్లికా ర్జున్ ఆర్బిఎస్కె కార్యక్రమం ద్వారా అందించే సేవల గురించి బాలసదనం సూపరింటెండెంట్ సుమతికి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలసదనం బాలికలు, ఆర్బిఎస్కే ఫార్మసిస్ట్ మాధురి, ఏఎన్ఎం సుహాసిని, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లాలోని రైస్ మిల్లర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరునగర్ లోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జిల్లాలో వరి పంట అధిక దిగుబడి వస్తుందని జిల్లావ్యాప్తంగా 34 రైస్ మిల్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. నూతన మిల్లులు ఏర్పాటు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలపై సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో రైస్ ఇండస్ట్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పటికైనా అవకతవకలు జరగకుండా అన్ని రకాలుగా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా మిల్లర్లు సహకరించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శితోపాటు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పెరుమండ్ల తిరుపతిగౌడ్, యాంసాని సంతోష్, గౌరవ అధ్యక్షులుగా కోరే రమేష్, ప్రమాణ స్వీకారం చేయగా, అనంతరం పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, ఉమ్మడి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్ పిఏసిఎస్ చైర్మన్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 64 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసి ఎమ్మెల్యే మాట్లాడారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తుంటే ఓర్వలేక ప్రతి పక్షం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. అనంతరం మండలకేంద్రంలో ముదిరాజుల పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ముదిరాజ్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుమారస్వామి, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, నాయకులు పోలునేని లింగారవు, తక్కళ్ళపల్లి రాజు, రాము, పున్నం చందర్‌రావ్, శివారెడ్డి, సంజీవరెడ్డి, అధికారులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

నవతెలంగాణ-గణపురం

పేదలకు వరం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను 72మంది లబ్ధిదారులకు పంపిణీ చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే అందుతున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని ధర్మారావు పేట రోడ్డులో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయంను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, సొసైటీ చైర్మన్ కుమార్‌యాదవ్, నాయకులు శివశంకర్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, శంకర్, చోటేమియా, అశోక్, మల్లికార్జున్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాల సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్‌లో అంతర్జాల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాల నెట్ సేవలపై బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ తదితర సర్వీస్ ప్రొవైడర్లతో సమావేశమై కలెక్టర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల వరకు ఇంటర్నెట్ సేవలు విస్తరించడం అత్యంత కీలకమని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సర్వీస్ ప్రొవైడర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రతి వ్యక్తికి చేరేలా కృషి చేయాలని సూచించారు. పలిమెల, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో నెట్ వర్క్ సమస్య ఉందని, టవర్ల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు జారీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 189 గ్రామ పంచాయతీలకు అంతర్జాల సేవలు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన గ్రామ పంచాయతిలకు సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్‌గా అశోక్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా అశోక్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్కను అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్, సిబ్బంది అదనపు కలెక్టర్‌కు మొక్కను అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఇబ్బందులు తలెత్తొద్దు : జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

జాతర రహదారులకు మరమ్మలు చేపట్టాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

రేగొండ మండలం బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఈ నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నందున వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతర నిర్వహణపై బుధవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. 14 తేదీన జాతర ప్రారంభం అవుతుందని రానున్న వారం రోజుల్లో అప్పగించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రహదారుల వెంట పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు పనులు ప్రారంభించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో బస్సులు నడపాలని, అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అప్పగించిన పనులను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని, వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకునే అన్ని రహదారుల్లో మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ నెల 11వ తేది వరకు నిర్దేశించిన అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు. అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటుతోపాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్నందున నేటి నుండే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వెంకటేశ్వరపల్లి నుండి జాతరకు ఎడ్ల బండ్లపై వస్తుంటారని, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దేవాలయ పరిసరాల్లో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జాతరకు త్రీ ఫేస్ విద్యుత్ , విద్యుత్ దీపాలు ఏర్పాటు, అదనపు బస్సులు, పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాండవుల గుట్ట నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు శాశ్వత రహదారి నిర్మాణానికి అటవీశాఖకు నివేదికలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, డీఎస్పీ సంపత్‌రావు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, దేవాలయ ఈఓ శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ రుంటాల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా 'ఇంటింటి సర్వే'







సర్వే సిబ్బందికి సహకరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సర్వే సిబ్బందికి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణకాలనిలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసినాయన మాట్లాడారు. ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా వివరాలు సేకరించాలని సూచించారు. అపోహ వద్దని, వివరాలు గోప్యతగా ఉంచుతామని అన్నారు. బుధ,గురువారాల్లో రెండు రోజుల పాటు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో సమగ్ర ఇంటింటి కుటుంబ జాబితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. 6వ తేది 7 వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తామని, 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 8వ తేదీ నుంచి సమగ్ర సర్వే మొదలవుతుందని, ఈ రెండు రోజులు ఎన్యుమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి కుటుంబం బుక్ లెట్‌లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారన్నారు. జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ కలిపి మొత్తం 1,31,030 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 993 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 934 మంది ఎన్యూమరేటర్లు, 101 మంది సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, వీఓఎస్ సిబ్బంది సర్వే ప్రక్రియకు వినియోగిస్తున్నామని తెలిపారు. సర్వే వివరాలను ఏరోజు కారోజు డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీఓ మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పూర్తి చేయాలి

గణపురం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఇంటింటికివెళ్లి డోర్ స్టిక్కర్ అంటించాలని అన్నారు. సర్వే చేసిన ఫాంలను కంప్యూటర్ ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఆపరేటర్లు కొరత ఉంటే కంప్యూటర్లు ఆపరేటర్ల సంఖ్యను పెంచి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూసుకోవాలన్నారు. ఆర్డీవో మోతిలాల్ తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్. అంగన్‌వాడీ సూపర్వైజర్ లక్ష్మి, ఎంఈఓ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సంబంధించి మహాదేవపూర్ మండలంలో బుధవారం నుండి కుటుంబాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించినట్టు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు ఎన్యుమరేటర్లుగా పంచాయతీ కార్యదర్శిలను, సిఆర్‌పిలను, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను, 71 మందిని గుర్తించామన్నారు. ప్రతి 15 బ్లాక్ లకు ఒకరిని సూపర్వైజింగ్ ఆఫీసర్లుగా జిల్లా కలెక్టర్ నియమించినట్టు తెలిపారు. సర్వేకు మహాదేవపూర్ మండలంలోని 18 పంచాయతీల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ, తాసిల్దార్ రాథోడ్ అన్నారు.

మహాదేవపూర్‌లో జరిగిన సర్వేలో బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ అధ్యక్షులు కోట రాజబాబు, ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొనాలని కోరారు పంచాయతీ కార్యదర్శి కల్పన, ఇతర అధికారులు మహేష్, శ్రీనివాస్, ఫరీద్ ఖాన్, రమేష్. సంతోష్, కేసర్ సింగ్ పాల్గొన్నారు.



'అభివృద్ధి పనులు' గ్రౌండింగ్ చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్

నవతెలంగాణ - ములుగు

మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని, పనుల్లో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో ఐటీడీఏ అధికారులతో బీటీ రోడ్లు, విద్య, మౌలిక సదుపాయాలు, ఎన్‌హెచ్ఎం సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, డిఎంఎఫ్టీ గ్రాంట్లు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఐటిడిఏ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, పెండింగ్ ఎన్ని ఉన్నవి, వాటికి గల కారణాలను తెలుసుకున్నారు .మంజూరైన రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంబీ రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేస్తామన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా ఇంజనీర్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 30 తేదీ లోపు పనులను ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రమ్, ఎస్ఓ రాజ్ కుమార్, డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



ఈ-పంట నమోదు తప్పనిసరి

మండల వ్యవసాయశాఖ అధికారి ఎన్ శ్రీధర్



నవతెలంగాణ -తాడ్వాయి

అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు ఆదుకోవాలన్న, పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్న, మద్దతు ధర లభించాలన్న ఈ- పంట నమోదు ప్రక్రియ తప్పనిసరి అని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలో కన్నెపల్లి, అన్నారం, కాటాపూర్ గ్రామాలలో విస్తృతంగా పంట నమోదు ప్రక్రియ కార్యక్రమ వెరిఫికేషన్ నిర్వహించారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు సాగుచేసిన పంటల సమాచారాన్ని ఏఈఓల ద్వారా పంటల నమోదు చేసిన ప్రక్రియను పరిశీలించి తనిఖీ చేశారు. రైతులు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ ఉద్యాన అధికారుల వద్ద నమోదు చేసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గడువు మీరితే "యాప్" లో సమాచారం స్వీకరించగా సాగుదారులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. రైతులు ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రిజిస్టర్లు, గ్రౌండ్ రిజిస్టర్లు, ఈపాస్ మిషన్లను పరిశీలించారు.

సమగ్ర సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి

అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ





నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

సమగ్ర కుటుంబసర్వేను సమర్థవంతంగా చేపట్టాలని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 7వార్డులో జరిగే సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇళ్లను గుర్తించే సర్వేను ఆయన పరిశీలించారు. ఇళ్ల వివరాలను ఎన్యుమేటర్స్ సేకరిస్తున్న తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈనెల 9 నుంచి ఇంటింటి సర్వే ఉంటుందని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఒకరు ఉండి వివరాలను వెల్లడించాలన్నారు. సర్వేకు ఎవరు రాకపోతే వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. సర్వే చేసిన రిపోర్ట్‌ను ఏ రోజువి ఆ రోజునే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్వే సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు.

మండలంలో 5993 ఇళ్లను గుర్తించాం

మండలంలో 8611 ఇళ్లు ఉండగా బుధవారం 5993 ఇళ్లను గుర్తించినట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీరాంపతి, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి తెలిపారు. మిగతా ఇళ్లను గురువారం గుర్తించి ఇంటికి నంబర్లు వేయడం జరిగిందన్నారు. ఈనెల 9 నుంచి ఇంటింటి సర్వేకు వచ్చి పూర్తి వివరాలను సేకరిస్తారన్నారు. మండలంలో ఉన్న 12 గ్రామ పంచాయతీలకు గాను 61 మంది ఎన్యుమేటర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వేను పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది రవీందర్, వెంకన్న, సందీప్, దయాకర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం

గోవిందరావుపేట : మండలవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం పూర్తి స్థాయిలో ప్రారంభమైందని ఎంపీడీవో జవహర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పసర గ్రామంలో కుల గణన సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్స్ వేసిన దానిపై ఫీల్డ్ సర్వే చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడ రాజకీయ ప్రమేయం ఉండదని, ఉద్యోగులు పారదర్శకంగా సర్వే నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. తాసిల్దార్ ఎన్ సృజన్‌కుమార్, ఎంపీ ఎస్ఓ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట



నవతెలంగాణ-మంగపేట

విద్యుత్ ప్రమాదాల గురికాకుండా ఉండే ందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించడం కోసం బుధవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజనల్ ఇంజినీర్ పి నాగేశ్వరరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ సుధాకర్ పర్యవేక్షణలో మండలంలోని రాజుపేట గ్రామంలోని పంట పొలాలకు వెళ్లి విద్యుత్ మోటార్లు, స్టాటర్ కనెక్షన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు కెపాసిటర్లు, ఆటో స్టార్టర్లు, లూజు కనెక్షన్ల వల్ల సంభవించే ప్రమాదాల గురించి తెలియజేశారు. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కృష్ణారావు, ఇంజినీర్ వెంకటేష్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ సంపత్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సంపత్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ మేనేజర్‌తో సీసీ కెమెరాలు, భద్రత పరమైన చర్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సంపత్‌రావు మాట్లాడుతూ.. బ్యాంకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు నిరంతరం నిఘా నీడలో ఉండాలని అన్నారు. సీసీ కెమెరాలు పనితీరును గమనించాలని మేనేజర్, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ నరేష్ కుమార్, బ్యాంకు భద్రత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొండాయి ఇసుక క్వారీ నిలిపివేయాలి

అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

కొండాయి గ్రామానికి ముప్పువాటిల్లే విధంగా చేపట్టిన ఇసుక క్వారీని నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశించినట్లు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ తెలిపారు. కొండాయి గ్రామంలో జంపన్న వాగులోరెండు రోజుల క్రితం ఓ కాంట్రాక్టర్ ఇసుక తరలింపు చర్యలు చేపట్టాడు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు ఇసుక క్వారీని పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేశారు. కాగా బుధవారం కొండాయి గ్రామాన్ని పరిశీలించడానికి వెళ్లిన అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, తహశీల్దార్ జగదీష్ కు ప్రజలు కలుసుకొని ఇసుక క్వారీ వల్ల గ్రామానికి ప్రమాదం ఉందని, గతంలో ఇదే క్వారీ వల్ల వరద నీరు గ్రామాల్లోకి వచ్చి భారీ నష్టం జరిగిందని అధికారులకు తెలిపారు. దీంతో అధికారులు ఇసుక క్వారీని పరిశీలించి విషయాన్ని కలెక్టర్‌కు చేరవేశారు. క్వారీని పూర్తిగా నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వ పనుల కోసం 2022లో అప్పటి క్వారీ కాంట్రాక్టర్ నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను మాత్రమే తరలించేందుకు అనుమతి ఉందని, కొత్తగా ఇసుకను తవ్వకాలు చేపట్టడానికి ఎలాంటి అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు విరుద్ధంగా కాంట్రాక్టర్ పనులు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.

అటవీశాఖ గౌడ ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని డివిజన్ ఫారెస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్ గడ్డం శ్రీధర్ గౌడ్‌ను, జూనియర్ అసిస్టెంట్ పోశాల ఉషశ్రీగౌడ్‌లను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సన్మానం చేశారు. కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ ఉద్యోగులు ఐక్యత తో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల నాయకులు గట్టు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
గురువారం నవంబర్ 07, 2024
www.navatelangana.com



సమగ్రంగా సర్వే జరగాలి

సర్వేను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా సర్వేను సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్ కాలనీ, గిర్నీగడ్డ, కుర్మవాడలో జరుగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. అందువలన తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈసమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారని తెలిపారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్‌వైజర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా, ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి
కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-పాలకుర్తి



ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని ఈరవెన్ను, తొర్రూరు, పాలకుర్తి గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యంలో తేమశాతం 17కు మించరాదని సూచించారు. తాలు లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మధ్య దళారీలు ధాన్యాన్ని కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పండించిన ధాన్యానికి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర ఉంటుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా పోయాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్లాలు సరిపోనప్పుడు తమకు అనుకూలంగా ఉన్నచోట ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం 17 ఉన్నప్పుడు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించి రైతులకు అందుబాటులో ఉండే విధంగా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసే మధ్య దళారులను అడ్డుకోవాలని సూచించారు. రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్ట రాదని రైతులకు సూచించారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టడంతో ప్రమాదాలు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోళ్ల పట్ల నిర్లక్ష్యం వహించరాదని నిర్వాహకులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల 48 గంటల్లోనే రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఆర్ఐ రాకేష్, పాలకుర్తి సొసైటీ ఎండీ.సత్యనారాయణరెడ్డి, తొర్రూరు సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్, ఏఈఓ లు రాధిక, దీపక్, కీర్తి స్నేహ తోపాటు రైతులు పాల్గొన్నారు.

బాణాపురంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-జనగామ




పట్టణంలో ఐదో వార్డు బాణాపురంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాణాపురం శాఖా కార్యదర్శులు కంత్రీస్ మల్లేష్, ధరావత్ మహేందర్, భూనాద్రి వెంకటేష్‌లు పాల్గొని మాట్లాడుతూ బాణాపురంలో ఎవరు చనిపోయినా నాలుగు కిలోమీటర్లు దూరం శవాన్ని మోసుకు పోయి నెహ్రూ పార్క్ వద్దగల స్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయవలసి వస్తుందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. కావున ఈసంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. సంతకాల సేకరణ తర్వాత సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ నిర్మిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఆయా కాలనీల ప్రజలు శ్రీపతి, మమత, వెలిశెట్టి పద్మ, రజియా, పిడుగు ఉపేంద్ర, కుమారి, విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ఆర్‌డీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, విధిలేని పరిస్థితుల్లో తెలంగాణా ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ పిలుపులో భాగంగా పెన్షనర్ల సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం పెన్షనర్లు మాట్లాడుతూ పెండింగులో ఉన్న అన్నిరకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. 2023 జూలై నుంచి వేతన సవరణ అమలు చేయాలన్నారు. పెన్షనర్ల 5డీఏ, డీఆర్ లను వెంటనే ప్రకటన అమలుతో ఒకే దఫాలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఈపెన్షనర్లకు ఆసరా పెన్షన్లు, తెల్లరేషన్ కార్డు ఇవ్వాలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెన్షనర్లకు తెలంగాణ ఆవిర్భావ పారితోషికం ఇవ్వాలన్నారు. తెలంగాణా ఆల్ పెన్షనర్లు, విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ గుర్తించాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు ఎండీ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, మురళీధర్, మహేందర్, కొమురెల్లి, జనార్దన్ రెడ్డి, కొమురయ్య, ఆర్.దీనమ్మ, వైకుంఠం, వెంకటయ్య, సరోజ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



సేద్యపు భూమిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం తగదు

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్

నవతెలంగాణ-దేవరుప్పుల



2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఐ(ఎం) పోరాటం ఫలితంగా గ్రామంలోని ప్రభుత్వ భూమిని దళితులకు సేద్యానికి ఇచ్చింది. అటువంటి భూమిని విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఇవ్వడం సరైంది కాదని మండలంలో చాలలా వ్యవసాయేతర భూములు ఉన్నాయని వాటిని అ నిర్మాణాలకు వాడుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు.బుధవారం గ్రామ దళితులతో కలిసి తహసీల్దార్ ఎం.మహిపాల్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 ఎకరాల భూమిని అగ్రామ దళితులకు 18 గుంటల చొప్పున గతంలోనే అందజేశారు. ఇప్పుడు అ భూములను స్వాధీనం చేసుకోవడం తగదన్నారు. ఒకవేళ రైతులకు నష్టం చేస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా, మండల అధ్యక్షులు తోటి దేవదనం, గడ్డం యాదగిరి తదితర దళిత రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంపదను దోచి కార్పొరేట్ కంపెనీలకు...

కట్టబెడుతున్న ప్రభుత్వాలు



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీఅబ్బాస్

నవతెలంగాణ-జనగామ

పేద ప్రజల సంపదను దోచి కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ మండిపడ్డారు. జనగామ జిల్లా మండల మహాసభ సందర్భంగా బుధవారం మండలంలోని ఎర్రగుల్లపాడు గ్రామంలో మండల కార్యదర్శి నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఎర్రగొల్లపాడులో నూతనంగా ప్రారంభించిన పార్టీ మండల కార్యలయం నుంచి బహిరంగ సభ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందన్నారు. వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములను వారికి కట్టబెడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాల ఓడోబికేస్తున్నారని అన్నారు. మతం, దేవుళ్ల పేరిట బీజేపీ రాజకీయాలు చేస్తుందన్నారు. దేశంలో జెమిలి ఎన్నికల కోసం యత్నిస్తున్నదన్నారు. దీనివల్ల ప్రజాస్వయానికి ముప్పు వాటిల్లే పెను ప్రమాదం ఉందన్నారు. రైతులు, రైతు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అత్యాచారాలు, దళితులపై దాడులు పెరుగుతున్నాయి అన్నారు. జనగామ ప్రాంతంలో పరిశ్రమలు లేక ఉపాధి కోసం వేలాది మంది హైదరాబాదు ముంబై, సోలాపూర్ తదితర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. జనగామ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఈ ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. జనగామ నుండి హుస్నాబాద్‌కు వెళ్లే రహదారి గానుగుపాడు వడ్లకొండ బ్రిడ్జి పూర్తిగా తెగిపోయిందని అన్నారు. దీనిని నిర్మించడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తద్వారా చాలా గ్రామాల కు వెళ్లే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు అన్నారు. ఎర్రజెండాను చేతబట్టి రజాకాలను, దోపిడీ భూస్వాములను తరిమిన కొట్టిన ప్రాంతం జనగామ అన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టి సమస్యల పరిష్కారానికి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పత్తి కొనుగోళ్ళ సీసీఐ కొనుగోళ్లు కేంద్రలు ద్వారా కనీసం మద్దతు ధర రూ.10వేలు ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ సన్నధాన్యానికే కాకుండా దొడ్డు ధాన్యానికి కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రకటించిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. అర్హులందరికి రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలన్నారు. ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్, బూడిద గోపి, సుంచు విజేందర్, జోగు ప్రకాష్, భూక్యా చందు నాయక్, గ్రామ శాఖ భైరగోని మల్లేష్, కార్యదర్శి గుండెల్లి రాజు, కన్నీబోయిన బాలరాజు బోడ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం..

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి
సీపీఐ(ఎం) జనగామ మండల మహాసభలో
రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్
జనగామ సీపీఐ(ఎం) మండల కార్యాలయ నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-జనగామ





ప్రజా పోరాటాలే పలు సమస్యల పరిష్కారానికి మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) జనగామ మండల ఎనిమిదవ మహాసభ మండలంలోని ఎర్రగుల్లపహాడ్ గ్రామంలో మీట్యా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు ఎర్రగుల్లపహాడ్ గ్రామంలో నిర్మించిన సీపీఐ(ఎం) జనగామ మండల పార్టీ కార్యాలయాన్ని జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో కలిసి ఎండీ.అబ్బాస్ ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన మహాసభలో మండల కార్యదర్శి బోడ నరేందర్ నివేదికను సమర్పించారు. ఈసందర్భంగా ఎండి అబ్బాస్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీని క్షేత్రస్థాయిలో బలంగా నిర్మించుకోవాలన్నారు. గ్రామాల్లో యువత మత్తుమందు, డ్రగ్స్‌కు అలవాటు పడి పక్కదారి పడుతున్నారన్నారు. వారికి అవగాహన కల్పించి సరైన మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, నూతన ఆర్థిక విధా నాలు, జమిలి ఎన్నికలు, రైతు వ్యతిరేక విధానాలు, అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వాటిని తిప్పి కొట్టడం కేవలం కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. దేశంలో రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు, పేదలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే జమిలి ఎన్నికల పేరిట ఫెడరల్ విధానాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్ని స్తుం దన్నారు. ఈప్రయత్నాన్ని కమ్యూనిస్టులు తిప్పికొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేకపోతుందని, దానిని కప్పిపు చ్చుకునేందుకు హైడ్రా, మూసి సుందరీకరణ తదితర పేర్లతో ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. చిత్తశుద్ధితో హామీలన్నీ అమలు చేయాలన్నారు. గ్రామాల్లో అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో సిద్ధిపేట జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఆము దాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎర్రగడ్డకు అడ్డాగా నిలిచిన జనగామలో సీపీఐ(ఎం) జెండా ఎప్పటికీ రెపరెపలాడుతుందన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజా ఉద్యమాలు మిగతా ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహి ంచాలలన్నారు.ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కోసం జిల్లాలో గుడిసెవాసుల పోరాటం సాగుతుందన్నారు. ప్రజా పోరాటాల ద్వారానే ప్రజలు తమ హక్కులను సాధించుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరిట రాజకీయం చేస్తే సహించేది లేదన్నారు. గ్రామాలలో అర్హులను గుర్తించి ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈమహాసభ ప్రారంభ సూచికగా మైలారం వెంకటయ్య జెండా ఆవిష్కరించారు. ఈమహాసభకు పోత్కానూరి ఉపేందర్, రామవత్ మీట్యానాయక్‌లు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్, బూడిద గోపి, సుంచు విజేందర్, జోగు ప్రకాష్, గ్రామ శాఖ భైరగోని మల్లేష్, కార్యదర్శి గుండెల్లి రాజు, కన్నీబోయిన బాలరాజు, బోడ రాములు, బండిరాజుల శ్రీరాములు, దండెబోయిన శ్రీరాములు, బేజారబోయిన మల్లేష్, కూరాకుల శ్రీను, బాల్నే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
20వ తేదీ వరకు వరకు డిమాండ్లను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం
సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెలనెలా సిబ్బంది అకౌంట్‌లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీఐటీయూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద జీపీ కార్మికులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్మికుల డిమాండ్లతో కూడిన నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషాకు అందజేశారు. ఈసందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ. గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులకు ప్రకటించిన విధంగానే నేరుగా గ్రామపంచాయతీ సిబ్బంది కూడా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడి 60 సంవత్సరాలు గడిచినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయకపోవడం ప్రభుత్వాల దివాలా కోరు విధానాలకు నిదర్శనమన్నారు. తరాలు మారినా, ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 20వ తేదీలోపు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు అన్నింటిని పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా మండల నాయకులు పి.మల్లేశం, ఎం.రామ్‌నారాయణ, డి.పాండురంగం, ఎ.వెంకట్ రెడ్డి, ఐలయ్య, గుర్రపు లాజర్, సోమన్న, పరంజ్యోతి, వెంకటేశ్వర్లు, సాంబార్ కృష్ణమూర్తి, జింక బాబు, ఎండి మూసుమియా, బాల్ రాజు, బాల నరసయ్య, మహేందర్, పాషా మియా, యాకుబ్, జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో 23 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలంలో వానాకాలం సీజ౧ కు సంబంధించి 23 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పాలకుర్తి రైతు సేవ సహకార సంఘం ద్వారా 9 కేంద్రాలు పాలకుర్తి, మల్లంపల్లి, వావిలాల, వలిమిడి, విస్నూరు, చెన్నూరు, మైలారం, గూడూరు, దర్దేపల్లి గ్రామాలు. ఐకేపీ గ్రామైక్య సంఘాలతో మంచిపుల, ముత్తారం, తీగారం, లక్ష్మీనారాయణపురం, అయ్యంగారి పల్లె, పెద్ద తండా కె, పెద్దతండ బి, బొమ్మెర, రాఘవాపురం గ్రామాలు. ప్రాథమిక సేవా సహకార సంఘం ఎల్లారాయని తొర్రూరు ఆధ్వర్యంలో తిరుమలగిరి, ఈరవెన్ను, కోతుల బాధ శాతాపురం, తొర్రూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఐకెపి ఏపీఎం వి.నరేందర్, పీఏసీఎస్ సీఈవో ఎం.రణధీర్, పాలకుర్తి ఎఫ్ఎస్‌సీఎస్ సీఈవో కె.సత్యనారాయణరెడ్డిలు తెలిపారు. ఇట్టి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు.

సీసీఐ అధికారులు పత్తిని కొనుగోళ్లు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి

నవతెలంగాణ-లింగాలఘనపురం




రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని కొనుగోలు చేయకుండా కుంటిసాకులతో, తేమ పేరుతో రంగు మారిందని సీసీఐ అధికారులు పత్తి కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతులు పత్తిని ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముతున్నారని, దాంతో ప్రైవేట్ వ్యాపారస్తులు ఇదే అదునుగా చూసుకొని మార్కెట్లో రూ.7000 దాకా ధర ఉంటే నెల్లుట్ల కాటన్ మిల్లులలో మాత్రం రూ.6000 నుండి రూ.6200కు కొనుగోలు చేస్తున్నారన్నారు. మళ్లీ 2శాతం కమిషన్, అన్‌లోడింగ్ చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారనానరు. రైతులు నష్టపోతున్నారని, ఇదే పత్తిని మళ్లీ తిరిగి సీసీఐకి అమ్మిన దాఖలు గతంలో ఉన్నాయని, కాటన్ మిల్లుల వాళ్లు అందరూ సిండికేట్ అయి రైతులను నష్టపరుస్తున్నారన్నారు. సీసీఐ అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రతి రైతు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని, రైతులు పత్తి పండించిన పంటకు కూళ్ళు కూడా రావడం లేదన్నారు. పెట్టుబడి దేవుడెరుగు, ఇప్పటికైనా సీసీఐ అధికారులు స్పందించి మార్కెట్ తెచ్చిన ప్రతి రైతు వద్ద పత్తిని కొనుగోలు చేయాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు అలాగే ప్రైవేట్ వ్యాపారస్తులు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం నష్కల్, వెంకటాద్రిపేట గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సందర్శించి రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గకేంద్రంలో ఐకేపీ సెంటర్ నుండి ధాన్యం కొనుగోలు జరిగిన ధాన్యానికి నేటికి ఒక్క పైసా కూడా రైతుల ఖాతాలో పడలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఆరుగ్యారంటీలని, రైతు రుణమాఫీ అని అబద్ధాలు చెప్పి, గద్దెనెక్కి నమ్మి ఓట్లేసిన రైతాంగాన్ని నిండా ముంచాడని విమర్శించారు. 40శాతం మందికి రైతులకు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు పదవులపై వ్యామోహం తప్ప, నియోజకవర్గ ప్రజల కష్టాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు పోత్కనూరి వేణుగోపాలచారి తల్లి సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
గురువారం నవంబర్ 07, 2024 www.navatelangana.com

మండలంలో ప్రారంభమైన కుటుంబ సర్వే

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండల వ్యాప్తంగా కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. మండలంలోని అమ్మాపురం, గుర్తూరు గ్రామాల్లో సర్వే తీరును ఎంపీడీవో నరసింగరావు, ఎంపీఓ పూర్ణచందర్‌లు పర్యవేక్షించారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో కొనసాగుతున్న సర్వేను పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుతో కలిసి తహసిల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఎన్యుమరేటర్లలో ఎక్కువ మంది ప్రాథమిక పాఠశాలల టీచర్లు ఉండడంతో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సర్వే చేపట్టారు. సెలవు రోజుల్లో సైతం ఈ సర్వే కొనసాగనుంది. ఏ ఇంటికి ఎన్యుమరేటర్ ఎప్పుడు వస్తాడనే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో ఆయా కుటుంబాలకు సంబంధించిన పెద్దలు లేదా ఎవరు అందుబాటులో ఉంటే వాళ్ల కుటుంబ సభ్యులకు సంబంధించిన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సర్వే సిబ్బంది తెలిపారు.

మున్సిపాలిటీపై ఎర్ర జెండా ఎగరాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్:

రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మహబూబాబాద్ మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్త పనిచేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహబూబాద్ పట్టణ 1వ టౌన్ మహాసభ స్థానిక పెరమాండ్ల జగన్నాథం భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరవేయడం లక్ష్యంతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని నిర్దేశం చేశారు. మహబూబాబాద్ పట్టణం పేరుకు మున్సిపాలిటీ జిల్లా కేంద్రం అయినప్పటికీ అనేక సమస్యలకు నిలయాలుగా మారాయని ఎక్కడ చూసిన సమస్యలవలయంతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఈ బూర్జువ రాజకీయ పార్టీలు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. స్థానిక సమస్యలపై ఉద్యమ పోరాటాలు నిర్వహించడానికి సన్నద్ధం కావాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక మహబూబాబాద్ టౌన్ 1వ కార్యదర్శిగా రావుల రాజు, సమ్మెట రాజమౌళి, చీపిరి యాకన్న, కుమ్మరి కుంట్ల నాగన్న, గౌని వెంకన్న, తోట శ్రీనివాస్, చాగంటి భాగ్యమ్మ, రమాదేవి, బేతమల్ల విజయ, వీర్నేని, సుధాకర్, పంజాల ఉపేంద్ర లను ఎన్నుకున్నారు.

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలోఎంపీడీవోకు వినతిపత్రం

నవతెలంగాణ-బయ్యారం:




రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో క్షేత్రస్థాయిలో పారదర్శకత పాటించి అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. నిజమైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారానే, ప్రజల ఆమోదంతో ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. నిరుపేదలైన అర్హులకు అన్యాయం జరిగితే అసలైన లబ్ధిదారులను సమీకరించి వారికి న్యాయం జరిగేటట్లుగా సీపీఐ(ఎం) పార్టీ ప్రజా పోరాటాలను నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి లబ్ధిదారులకు న్యాయం చేకూర్చుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంగిరేకుల నాగేశ్వరరావు, వల్లాల వెంకన్న, నిడికొండ చంటి, పురుషోత్తం, బొబ్బిలి, సైదులు, నరసింహారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణంలో అర్హులైన పేదలను గుర్తించాలి

గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన పేదను గుర్తించాలని లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలను గుర్తించి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ఎంపీడీవో రఘుపతిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కుర్ర మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు, ఎస్సీ, ఎస్టీలకు రూ.ఆరు లక్షలు వెచ్చించి కట్టిస్తామని ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచి హామీని ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కోడెం చంద్రకళ, పులి వెంకటేశ్వర్లు, గుండు సురేష్, బానోతు శ్రీరామ్, గోల్కొండ, మల్లయ్య, ఓర్సు కుమార్‌స్వామి, సద్వాల అనిల్‌లు పాల్గొన్నారు.

కందికొండ జాతర పనుల ఏర్పాట్ల పరిశీలన..

నవతెలంగాణ-కురవి



కందికొండ గ్రామంలోని కందగిరి లక్ష్మీ నరసింహస్వామి జాతర ఈ నెల 15న జరగనున్నందున జాతర ఏర్పాట్ల పనులను అధికారులతో కలిసి కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రనాయక్ ఆదేశాల మేరకు పరిశీలించడంజరిగిందని, కందికొండ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని అధికారులను కోరారు .గుట్టకు వెళ్ళే రహదారి వెంట దుమ్ము లేవకుండా జాతర రోజు ట్యాంకర్లతో నీటిని రోడ్డుపై కొట్టాలని కోరారు. అదే విధంగా భక్తుల సౌకర్యార్థం 2 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని మరిపెడ సీఐ రాజ్ కుమార్‌గౌడ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, పంచాయతీ రాజ్ ఎఈ శ్రీనివాస్, ఐటీడీఏ ఏఈ కందికొండ పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్‌గౌడ్, సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు, కురవి మండల యూత్ నాయకులు దయ్యాల శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీ కేఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండలం చింతపల్లిలో ఈనెల 29వ తేదీన నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కేజీకేఎస్‌జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న పిలుపునిచ్చారు బుధవారం మహబూ బాబాద్ మండలం ఈదులపూసపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో కేజీకేఎస్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు గుడె వెంకన్న,కన్వీనర్ మండ విక్రమ్‌గౌడ్, ఈదుల పూసపెల్లి సొసైటీ అధ్యక్షులు కోల యాదగిరి, దుపటి వీరన్న, బత్తిని నరసయ్య, దొంతు లక్ష్మణ్, బత్తిని సతీష్, గునిగంటి లింగమూర్తి, చిత్తనూరు శ్రీను, దొంతు వీరన్న బబ్బూరి ఐలయ్య, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలుపై స్పష్టమైన హామీ ఇవ్వని ప్రభుత్వం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వడ్ల కొనుగోలుపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో రైతులు తాము పండించిన పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలం లోని గుడిబండ తండాకు వెళుతున్న దయాకర్ రావు వాహనాన్ని ఆపి గుడిబండతండా రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తాము పండించిన పంటకు ఈ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వకపోగా, కనీసం మద్దతు ధర కూడా ఇస్తలేదని, మహిళలకు రూ.2500 అనగానే మేం మోసపోయి ఓట్లేశామని, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి సహాయం చేయకపోగా ఉన్నవాటిని కూడా తీసేస్తుందన్నారు. ఇక ఈ ప్రభుత్వంపై తమకి నమ్మకం పోయి చేసేది ఎం లేక తాము పండించిన పంటలను ప్రయివేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నామని, వడ్లకొనుగోలులో అప్పటి ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటే ఈ ప్రభుత్వం తడిసిన ధాన్యమని, తేమ శాతం ఉందని, అన్ని కొర్రిలు పెట్టి కనీసం ఇప్పటి వరకు వరి కొనుగోలు సెంటర్లు ప్రారంభించక రైతులను ఆగం చేస్తుందన్నారు. పండిన ప్రతి గింజ కోనేవరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఖచ్చితంగా పండిన ప్రతి గింజ కొనాలి, మద్దత్తు ధరతో పాటు బోనస్ ఇవ్వాలి, పూర్తిగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, నల్లమాస ప్రమోద్ కుర్ర శ్రీనివాస్‌షేక్, అంకుసు మండల పార్టీ నాయకులు, గ్రామ నాయకులు ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కుంట ఉపేందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి
కలెక్టర్ ఆఫీస్ ఎదుట దీక్ష
కలెక్టర్‌కు మోమోరాండం అందజేత..

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆఫీస్ ఎదుట బుధవారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకోవడం జరుగుతుందని, ఎన్ని ప్రభుత్వాలు మారిన కాని కార్మికుల జీవితాలలో వెలుగు నింపడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వీరి జీవితాలలో వెలుగులు వస్తాయని అనుకున్నారు కాని ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు అయినా వీరికి పెండింగ్ వేతనాలు చెల్లించటంలో జాప్యం చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు బతకాలంటే కనీసం నెలకు రూ.26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు ప్రభుత్వ మే ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలన్నారు. రెండో పీఆర్సీ పరిధి లోకి గ్రామపంచాయతీ సిబ్బంది తీసుకురావాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం తీసుకురావాలని కోరారు. ప్రమాదంలో మరణిస్తే ప్రభుత్వమే పరిహారం ఇవ్వాలని, కార్మికుడు మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ.20వేలు ఇవ్వాలని, వయసు అయిపోయిన తర్వాత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, 16 డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని జిల్లా కలెక్టర్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆసంఘం అధ్యక్ష, కార్యదర్శులు మోయి సుద్దీన్ అప్పిరెడ్డి, సీఐటీయూ సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న ఇనుగుర్తి సుధాకం, "ఉపేంద్ర చారి, వెంకటేశ్వర్లు, కనకలక్ష్మి, సైదులు, వెంకటేశ్వర్లు మంగీలాల్, సురేష్, దస్తగిరి, ఆది బాబు, లక్ష్మీనర్సు, దాసు సైదులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ తొమ్మిదవ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి..



నేడు(గురువారం) ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్న పాలక వర్గ కమిటీ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 9వ నూతన చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి నేడు(గురువారం) ప్రమాణస్వీకారం చేయనున్నారు. మార్కెట్ కమిటీలో ఇప్పటివరకు ఎనిమిది మంది చైర్మన్‌లుగా చేసి ఉన్నారు. 1975లో ఇమ్మడి లక్ష్మయ్య, 1980లో బాలకృష్ణారెడ్డి, 1996లో కె.సోమనరసింహారెడ్డి, 2002లో బి.యాదగిరిరెడ్డి, 2005లో కె.హరిప్రసాద్, 2012లో టేకుల యాదగిరి రెడ్డి, 2016లో హనుమాన్ల నరేందర్‌రెడ్డి, 2021లో పసుమర్తి





శాంతలు పదవులు నిర్వహించగా 2024లో 9వ చైర్మన్‌గా అనుమాండ్ల తిరుపతిరెడ్డి పదవి చేపట్టడం కాంగ్రెస్ వర్గాల్లో హర్షాతిరేకలు వెలు వడుతున్నాయి.

నూతన పాలకవర్గం వీరే..

చైర్మన్‌గా హనుమాన్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్‌గా భట్టు నాయక్, సభ్యులుగా కాండాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, బానోతు గోపాల్, సొంటిరెడ్డి సంధ్యారాణి, తులం నరేందర్, కాలేరు మల్లేశం, గుగులోతు భాస్కర్, జాగిరి యాక సాయిలు, నిలుకుర్తి వెంకటరెడ్డి, కొమ్ము వాసు, రేణిగుంట్ల విశ్వప్రసాద్, సామా రామ్మూర్తి, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, మహబూబాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మరిపెడ, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

నేటి యువతరానికి స్ఫూర్తి.. హనుమాండ్ల తిరుపతిరెడ్డి..

హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సేవలో తనదైన ముద్ర అభిమానుల అభిమానానికి ఆయన బానిస ప్రజా సేవలో ఆయన యువతకు ఆదర్శం నేడు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-తొర్రూరు



ఎలాంటి సమస్యనైనా క్షణాల్లో పరిష్కరించే అపార మేధస్సు అతని సొంతం. మృదు స్వభావి, అపార జ్ఞానం, సేవా ధృక్పథం, సద్గుణాల కలయికే తిరుపతిరెడ్డి. అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధిగా ఎన్నో సేవలు అందించినా ఎక్కడ హుందాతనాన్ని కోల్పోలేదు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి గెలుపుకు కృషి చేసిన తను తనలాగే ఉన్నాడు. అందుకే అతన్ని వినయశీలి అని ఆత్మీయులు మెచ్చుకుంటారు. అనుకోకుండా అభిమాన నాయకుడు ఎదురుపడితే కార్యకర్తల్లో ఆనందానికి అవధులు ఉండవు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న ఎమ్మెల్యేకు తోడ్పాటు అందిస్తూ, పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి రాజకీయ వారసుడిగా, ప్రజా సేవకుడిగా పేరు తెచ్చుకున్నాడు. మాటల్లో మంచితనం, ప్రతి అడుగుల్లో ఆత్మస్థైర్యం, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న అనుమాండ్ల తిరుపతిరెడ్డి నేడు(గురువారం) తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయన గురించి 'నవతెలంగాణ' అందిస్తున్న కథనం.

కుటుంబ నేపథ్యం..

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలోని రైతు కుటుంబంలో జన్మించాడు. హనుమండ్ల లక్ష్మారెడ్డి-పద్మ దంపతుల ఇద్దరు సంతానం కాగా మొదటి సంతానమే తిరుపతిరెడ్డి. రెండో సంతానం కల్పనారెడ్డి. తిరుపతి రెడ్డి 1982లో జన్మించాడు. భార్య సరిత రెడ్డి, పిల్లలు నైనిక రెడ్డి, యువన్‌రెడ్డి లు ఉన్నారు.

విద్యాభ్యాసం..

తన స్వగ్రామం చర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో తన విద్యాభ్యాసం ప్రారంభించారు. పదో తరగతి విద్యా భారతి హైస్కూల్, ఇంటర్మీడియట్ మహాత్మా జూనియర్ కళాశాల తొర్రూరు డివిజన్ కేంద్రంలో పూర్తి చేశారు. హనుమకొండ ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పట్టా పొందారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం టీసీఎస్, ఐబీఎం, యాక్సెంచర్ ఇలాంటి పలు సంస్థల్లో టీంలీడర్‌గా, మేనేజర్‌గా పనిచేశారు.

తాత మాధవరెడ్డి ఔన్నత్యం

తిరుపతిరెడ్డి పదహారేళ్ల ప్రాయంలోని తండ్రి లక్ష్మారెడ్డి కాలం చేశాడు. తాత మాధవరెడ్డి సంరక్షణలో పేదల కష్టాలను చూస్తూ పెరిగాడు. మాధవరెడ్డి చర్లపాలెంతోపాటు గోపాలగిరి, వెంకటాపురం గ్రామాల్లో పోలీస్ పటేల్‌గా, విలేజ్ రెవెన్యూ అధికారిగా 40 ఏళ్ల పాటు ప్రజలకు సేవలు అందించాడు. ప్రతి ఒక్కరు తనను తాను అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం సోపానం కావాలని ఆనాడే ఆకాంక్షించారు. దళిత కులాల్లో ఆర్థిక స్థోమత పెంచేలా అసైన్ ల్యాండ్స్ వారి పేరిట పట్టాలు చేసి ఔన్నత్యం చాటుకున్నారు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ నాయకత్వంలోని రజాకార్ల సైన్యంను గడగడలాడించాడు.

ఝాన్సీ రాజేందర్ రెడ్డి సేవే స్ఫూర్తి..

పెదనాన్న పాపిరెడ్డి కుమారుడైన అన్న డాక్టర్ రాజేందర్‌రెడ్డి కార్డియాలజిస్ట్‌గా అమెరికాలో స్థిరపడగా వదినమ్మ ఝాన్సీరెడ్డి రియల్ ఎస్టేట్ రంగంలో మహిళగా తన సత్తా చాటింది. రాజ్ ప్రాపర్టీస్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను స్థాపించి అగ్రరాజ్యం అమెరికాలో నిలదొక్కుకుంది. అంతర్జాతీయంగా ఉన్న తెలుగు మహిళల కోసం ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ తెలుగు అసోసియేషన్ (వేటా) సంస్థను స్థాపించి సేవలందించింది. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే తపనతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం, తొర్రూరు డివిజన్‌తో పాటు చెర్లపాలెం, గోపాలగిరి గ్రామీణ ప్రాంతాల్లో రూ.కోట్ల నిధులు వెచ్చించి ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలలు నిర్మించారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేశారు. ఇదంతా చూస్తూ వారి సేవలో తరించి వారి ప్రతినిధిగా ఎదిగాడు. అనుమాండ్ల రాజేందర్ ఝాన్సీరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సేవ స్ఫూర్తి కొనసాగిస్తూ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మన్ననలు పొందారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, ప్రజల అభివృద్ధి ప్రదాతగా నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

నేటి మండల మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండల సీపీఐ(ఎం) 9వ మహాసభలు మండలం గుండెపుడి గ్రామంలో నవంబర్ 7న(నేడు) జరగనున్నాయని, ఈమహాసభలను విజయవంతం చేయాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దుండి వీరన్న అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలువాల వీరయ్య హాజరై మాట్లాడారు. నేడు గుండెపూడిలో జరిగే మహాసభలకు జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. ఈమండల మహాసభను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరుతూ ఈదేశంలో బడుగు బలహీన వర్గాలకు సీపీఐ(ఎం) ఎర్రజెండా పార్టీలే అండ అన్నారు. ఈమధ్యకాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జిల్లా వ్యాప్తంగా మరిపెడ మండల కేంద్రంలో కూడా పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత సీపీఐ(ఎంక్మి పార్టీకే ఉందన్నారు. నేడు(గురువారం) జరగబోయే మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి ఎలా



తీసుకెళ్లాలి, ప్రజల్ని ఎలా చైతన్యం చేయాలి, పార్టీని ఈమండలంలో ఎలా బలోపేతం చేయాలని ఈమండల మహాసభ మండలంలో ఉన్న పార్టీ సభ్యులతో చర్చించి ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి నినాదాన్ని ఇస్తుందని, సీపీఐ(ఎం) పార్టీ ఇచ్చే పిలుపులకు ప్రజా ఉద్యమాలకు మండలంలో ఉన్న మేధావి వర్గం, రైతువర్గం, విద్యార్థులు, యువకులు, కూలీలు అండదండనిచ్చి ఉద్యమాన్ని ముందుకేసి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజన్న, దుండి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి: ఎస్పీ

నూతన అద్దె భవనంలో పోలీస్ స్టేషన్ ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవంగర:



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. మండల కేంద్రంలోని నూతన అద్దె భవనంలో పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీశారు. అనంతరం పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉండాలని, పోలీస్ శాఖ ప్రతిష్ట పెరిగేలా హుందాగా వ్యవహరించాలన్నారు. పోలీసు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై స్పందించి, ప్రాథమిక విచారణ వేగవంతం చేసి సత్వర న్యాయం అందించాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించి, ఎస్పీ చేతుల మీదుగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్, సీఐ జగదీష్, పెద్దవంగర ఎస్సై క్రాంతికిరణ్, ఎస్సైలు రాజు, ఉపేందర్, సురేష్, ఏఎస్సైలు విజయరాజు, లక్ష్మీ రంగయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తా

టీజీవో సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫీ

నవతెలంగాణ-గూడూరు



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఖజానా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ రఫీని మహబూబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా టీజీవో అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు.

ఎస్టీవో రఫీని కలిసిన నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-గూడూరు



మండలంలో వివిధ పాఠశాలల్లో నూతనంగా డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులు ఎస్టీవో మహమ్మద్ రఫీని బుధవారం కలిశారు. ఈసందర్భంగా శాలు వాతో సత్కరించారు. నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి నెంబర్లు త్వరిత గతిన ఇప్పించినందుకు గాను ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగాఎస్టీవో జిల్లా గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీవో మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నూతనంగా విధుల్లోకి వచ్చిన ఉపాధ్యాయులు శ్రద్ధతో విధులు నిర్వహించాలని, మాశాఖ తరపున అందించవలసినటువంటి సహాయసహకారాలను సకాలంలో అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అశోక్, చింత అర్జున్‌రావు, జె.రేణుక, కుమార్, నాగరాజు, మధు, రమేష్, సుమలత, యాదలక్ష్మి, హరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

బీసీ కులగణన దేశానికే ఆదర్శం

శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి బీసీ కులగణన నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు జలాభిషేకం నిర్వహించారు. బుధవారం మున్నేరు వాగులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ఫ్లెక్సీకి పూజలు నిర్వహించి జలంతో అభిషేకించారు. ఈసందర్భంగా శంతన్‌రామరాజు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ పెరగడంతో పాటు అన్ని రంగాల్లో బీసీలు ముందంజలోఉంటారని సంతోషం వ్యక్తంచేశారు. అదేవిధంగా దేశమంతా బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ రిజర్వుడ్ స్థానాలు ఏర్పాటు చేసినప్పుడే సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. ఏదేమైనా బీసీ కులగణన ద్వారా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని హర్షం వ్యక్తంచేశారు. వచ్చిన అవకాశాన్ని బీసీలందరూ వినియోగించుకొని మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, తోట వెంకన్న, చిర్రగోని ఉదయ్‌ధీర్, కొండి సాయికిరణ్ నేత, గుంజే హన్మంతు, గంగాధరి బాలరాజు, రావిశెట్టి చంద్రశేఖర్, గండ్రాతి మల్లేష్, దేశరాజు కృష్ణ, గుండెల ప్రణయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో పారదర్శకంగా వివరాలు నమోదు చేయాలి

నవతెలంగాణ-గార్ల:



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వే లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల నుండి పారదర్శకంగా సమాచారం నమోదు చేయాలని డీపీవో జె.హరిప్రసాద్ అన్నారు. మండల వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఎన్యూమరేటర్‌లు చేపట్టిన ఇంటికి వెళ్ళి స్టిక్కర్లు ,ఇంటి యజమానుల గుర్తింపు కార్యక్రమాన్ని డీపీవో హరిప్రసాద్, ఎంపిడివో మంగమ్మలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు చేపడుతున్న ఈ సమగ్ర సర్వే వివరాల సేకరణకు ఎన్యూమరేటర్‌లు తమ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రజలు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈకార్యక్రమంలో గార్ల పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, సర్వే సిబ్బంది యం.శివ, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

వరి కోత మిషన్స్ వారు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-గూడూరు



రైతులు, వరి కోత మిషన్ ఓనర్స్, డ్రైవర్స్ తప్పక పలు జాగ్రత్తలు పాటించాలని, వరి రైతులు పలు సూచనలు పాటించాలని వ్యవసాయ శాఖ ఎడీఏ అజ్మీర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామా లలో వరి యంత్రాల వద్దకు వెళ్లి రైతులకు, మిషన్స్ ఓనర్లకు పలు సూచనలు ఇచ్చారు. వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని, తాలు లేకుండా చూసుకోవాలని, జాగ్రత్త పడాలన్నారు . కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ తక్కువ ఆన్‌లో ఉండాలని సూచించారు. కోత మిషన్ యొక్క ఆర్‌పీఎం 18-20కుపై ఉండాలన్నారు.గేర్ స్పోట్ ఎ2 నుంచి బీ1లో పెట్టి కోత కొనసాగించాలని సూచించారు మీవరి పంటలో తాలు, మట్టి గడ్డి రాకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, ఏఈవో మధు, రైతులకు సూచనలు చేశారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం నవంబర్ 07, 2024

టీజీటీపీసీ చైర్మెన్ సన్మాన సభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మహదేవపూర్

నేడు కాటారం మండల కేంద్రంలో టీజీటీపీసీ చైర్మెన్ అయిత ప్రకాశ్‌రెడ్డి సన్మాన సభ బీఎల్ఎన్ గార్డెన్‌లో ఉంటుందని, విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి డి శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ శీను బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని, ఈ సభను కాంగ్రెస్ రెడ్డిగాండ్ల సంఘం నాయకులు, పార్టీలకతీతంగా అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'పాపిరెడ్డి'ని కలిసిన 'తిరుపతి'



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (h 82) ఎన్పీడీసీఎల్ డిస్కమ్ కంపని కార్య నిర్వాహణ అధ్యక్షులు నాగుల. తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇటీవల బదిలీ పై వచ్చిన ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి డివిజనల్ ఇంజినీర్ పాపిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందా సతీష్ కుమార్, పొన్నం విద్యాసాగర్, కడారి ధనుష్, మధు, తదితరులు పాల్గొన్నారు. కాగా వివిధ సమస్యలపై చర్చించినట్టు తిరుపతిరెడ్డి తెలిపారు.

'డబుల్' బాధితులకు న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ బాధితులకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులు డీఎంఎఫ్‌టి నిధుల ద్వారా గ్రామాల్లో చేసిన పనుల బిల్స్ పెండింగ్ ఉన్నాయని, పనులు చేసిన సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే బిల్లులు విడుదల చేయాలని కోరారు. భూపాలపల్లి భాస్కర్ గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను గతంలో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే వాటిని డ్రా పద్ధతిలో జిల్లా, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మీడియా మిత్రుల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి బ్లాక్, ప్లాట్‌లను కేటాయించినట్టు గుర్తు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో గృహప్రవేశాలు, కొంతమందికి హక్కు పత్రాలను కేటాయించినట్టు చెప్పారు. ఒక్కసారి డబుల్ బెడ్ రూమ్ విషయం పై చర్చించి త్వరితగతిన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించి హక్కు పత్రాలను ఇవ్వాలని కోరారు. భూపాలపల్లి పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో 53 సీఎంఆర్ఎఫ్,70 కళ్యాణ లక్ష్మి 70, మొత్తం 123 చెక్కులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు మంజూరు చేయించగా బుధవారం ఇంటింటా తిరిగి లబ్ధిదారుల పంపిణీ చేసినట్లుగా మంత్రి సహచరుడు ఆకుల చెంద్రశేఖర్ తెలిపారు. మండలానికి 41,మంథని మండలానికి 24, ముత్తారం మండలానికి 11, రామగిరి మండలానికి 20,కమాన్పూర్ మండలానికి 10,పలిమెల మండలానికి 6,కాటారం మండలానికి 3 మంజూరైనట్లుగా తెలిపారు. మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్దతుండ్ల,చిన్న తుండ్ల, గాదంపల్లె, వల్లెంకుంట, కొండంపేట, ఎడ్లపల్లి, రుద్రారం, అన్ సన్ పల్లి, నాచారం గ్రామాల్లో 41 చెక్కులు లబ్ధిదారులకు అందజేసినట్లుగా తెలిపారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-మహాదేవపూర్

మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మంథని నియోజకవర్గం మహాదే వపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన లీల లక్ష్మికి రూ.1లక్ష50వేల ఎల్‌ఓసీ మంజూరు అయింది. సంబంధిత పత్రాన్ని బుధవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుకు అందజేశారు. సూరారం మాజీ ఎంపిటిసి మడక తిరుమల ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు సల్ల రమేష్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

జీఎంకు సీఐటీయూ నాయకుల సన్మానం



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి భూపాలపల్లి ఏరియా నూతన జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డిని బుధవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(ఎస్సీఈయు-సిఐటియు) ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో జీఎం రాజేశ్వర్ రెడ్డిని జీఎం కార్యాలయంలో శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ధీకొండ ప్రసాద్, సి హెచ్ శ్రీనివాస్, జర్పుల మేఘ నాయక్, మడికొండ సుదర్శన్, బండి రమేష్, ఎండి అంకుశావలి, జి ఐలయ్య, టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి సతీష్‌గౌడ్ పరామర్శ



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామానికి చెందిన బోండ్ల పైడి అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతిగౌడ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గునిగంటి ఉపేందర్‌గౌడ్, మండల నాయకులు బోన్ల మహేష్, నరసయ్య, వేమ వీరయ్య, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, మార్కెటింగ్, డిఆర్డీఏ శాఖల అధికారులతో ప్రోక్యూర్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు, సన్న రకం ధాన్యం గుర్తించాలని తెలిపారు. సన్నరకం ధాన్యానికి మాత్రమే రైతులకు బోనస్ దక్కేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారుతో సిద్ధంగా ఉండా లని తెలిపారు. ధాన్యం కేటాయించిన మిల్లర్లు దిగు మతిలో జాప్యం జరుగకుండా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మార్కెటింగ్ అధికారికి మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ బాండ్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, అదనపు డిఆర్డీఓ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



కొండాయి గ్రామ తరలింపునకు స్థల పరిశీలన

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

మండలంలోని జంపన్నవాగు వరద ప్రవాహ ప్రాంతమైన కొండాయి గ్రామాన్ని తరలించేందుకు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ మండల తహశీల్దార్ జగదీష్‌లు కలిసి బుధవారం కొండాయి సమీపంలో అటవీ స్థలాన్ని పరిశీలించారు. గతంలో వచ్చిన వరదలకు కొండాయి గ్రామం పూర్తిగా మునిగిపోయి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి సీతక్క, అప్పటి జిల్లా కలెక్టర్‌లు గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు సందర్శించారు. ముంపు ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయి.... ఎంత మందికి ప్రమాదం ఉందని అధికారులు తెలుసుకున్నారు. అయితే సురక్షిత ప్రాంతాలైన మల్యాల గ్రామానికి ఎత్తుబాగంలో ఉన్న స్థలం, కొత్తూరు సమీపంలో ఉన్న అటవీ స్థలాన్ని కొండాయి గ్రామస్తులకు ఇళ్లు కట్టించడానికి అధికారులు పరిశీలించారు. కొండాయి గ్రామంలో నివాసం ఉన్న 154 ఇళ్ల ప్రజలకు సురక్షితమైన ప్రదేశంలో ఇళ్ల స్థలాలు కేటాయించి వాళ్ళు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్థలాలను అటవీ శాఖకు కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సతీష్, మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సుధాకర్

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కాటాపూర్ జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ జీపీఏ సాధించడానికి 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశమై సుధాకర్ మాటాడారు. ఈనెల 4 నుండి స్పెషల్ తరగతులు ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రగతి సాధన, ప్రణాళిక తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు వివరించారు. ఎంఈఓ రేగ కేశవరావు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయపాలన పాటించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నతస్థాయి శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సక్రు నాయక్, సమ్మయ్య, అక్బర్ బాషా, విజయ, పాపారావు, జీవన్ లాల్, రాజేష్, వెంకటేష్, జయపాల్, సామ్సన్, మోహన్, శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ప్రారంభమైన సర్వే

పర్యవేక్షించిన తహశీల్దార్ గిరిబాబు



నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను సమగ్రంగా నిర్వహించాలని ఎన్యూమరేటర్‌లకు తహసీల్దార్ బి గిరిబాబు సూచించారు. బుధ వారం ప్రారంభమైన సమగ్ర సర్వేను మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు పంచాయతీలలో ఆయన పర్యవేక్షించారు. ఈ సందరరేగా ఆయన మా ట్లాడుతూ.. సమగ్ర సర్వే నిర్వహణకు మండల వ్యాప్తంగా ఉన్న 6380 గ హా లను, బ్లాకులు గా విభజించి, ఎన్యూమరేటర్ లతో సమగ్ర సర్వే ప్రారంభించినట్లు వివరించారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు సుమారు150 ఇళ్ళను సర్వే కు కేటా యించటం జరిగిందని, రోజు ఇళ్ళు సర్వే చేసి ఈ నెలా 11 వ తారీకు వరకు పూర్త వుతుందని తెలిపారు. పూర్తి సమాచారాన్ని సంభందిత కార్యాలయంలో అం దించాల్సి ఉన్నదని పేర్కొన్నారు. ముందుగా ఈ నెల 6 నుండి 8 వరకు ఇళ్ళు గుర్తించి ఆ ఇళ్ళకు స్టిక్కర్‌లు అంటించిన తరువాత సర్వే ప్రారంభించటం జరు గుతుందని అందుకు ప్రజలు పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు.

సామాజిక ఆర్థిక కులగణన సర్వే ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక కులగణన సర్వే మండలంలోని 18 గ్రామపంచాయతీలో బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీలో సర్వే ప్రారంభమైందని 74 బ్లాక్లు నిర్వహించి 150 నుండి 70 వరకు ఏడుగురు సూపర్వైజర్లు సర్వేలో పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.



డీఎంహెచ్ఓ గోపాల్‌రావుకు సత్కారం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గా డాక్టర్ ఎన్ గోపాలరావును జిల్లా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వంగేటి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శ కె శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ వినోద్ ఆధ్వర్యంలో బుధవారం డీఎంహెచ్ఓ కార్యాలయం లో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పారా మెడికల్ ఉద్యోగులు శక్తి వంచన లేకుండా విధులు నిర్వహించి జిల్లాకు మంచిపేరు తెచ్చేందుకు సహకరిస్తామని యూనియన్ జిల్లా అధ్యక్షులు వంగేటి వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. పారామెడికల్ ఉద్యోగులకు నష్టం జరగకుండా సహకరించాలని కోరారు.గోపాలరావు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి దుర్గారావు, సాంబయ్య, ఎస్ సంపత్, జిల్లా సంఘ సభ్యులు జె సురేష్,ఉపేంద్ర, ఫూల్ బంధ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

'ఇంటింటి సర్వేలో తప్పులకు తావివొద్దు'



నవతెలంగాణ-మంగపేట

ఇంటింటి సమగ్ర సర్వే చేయడంలో తప్పులకు తావివద్దని అడిషనల్ కలెక్టర్ మరియు స్థానిక సంస్థల ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు అన్నారు. బుధవారం మండలానికి వచ్చిన ఆయన మండలంలోని చుంచుపల్లి గ్రామంలో కొనసాగుతున్న హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుగుణంగా పనిచేస్తూ లోపాలకు ఆస్కారం లేకుండా సకాలంలో సర్వేను పూర్తి చేయాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బద్రు, ఎంపీఓ కిషన్ ఈఓపిఆర్డి అలేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల పట్ల సీఎం వైఖరిని ఎండగట్టాలి

ఎమ్మెస్పీ జాతీయ నేత మందకుమార్ మాదిగ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మాదిగలపై సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిని దళితులు ఐక్యంగా ఎండగట్టాలని ఎంఎస్‌పి జాతీయనేత మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం వేంపల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా మందకుమార్, వేల్పుల సూరన్న బొడ్డు దయాకర్, బోర్ర బిక్షపతి, బుర్రి సతీష్ ఇరుగు పైడి పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ల వర్గీకరణ పై ఏడుగురు జడ్జిలతో కూడిన కమిటీ తీర్పునివ్వగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీల వర్గీకరణ ప్రకారం ఎస్సీల వర్గీకరణ చేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కాగా డీఎస్సీలో 11062 ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలకు తీరని అన్యాయం చేశాడన్నారు. డిసెం బర్ 21న హైదరాబాదులో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు నెమలి నరసయ్య, వావిలాల స్వామి, మడిపల్లి శ్యామ్, గజ్జల ప్రసాద్, పుల్లూరి కరుణాకర్, వావిలాల సాంబశివరావు, శంకర్, ఆత్కూరి లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి.జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జ్యోతి హాజరై మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అనేక హామీ లు ఇచ్చి నెరవేర్చ లేదని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకు రావాలని కోరారు. పట్టణ,గ్రామాలలో బెల్టు షాపులను, గుడుంబాను అరికట్టాలని కోరారు. హక్కుల పైన,చట్టాల పైన మహిళలు చైతన్యవంతం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిమి సుగుణ, గోలి లావణ్య పుప్పాల వనిత, పెద్దమామల సంధ్య ,గడ్డం స్వరూప, పల్లెల రజిత, పోతుగంటి స్వప్న, వాసం రజిత, మంచినీళ్ల స్వప్న సుభద్ర, మట్టి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితుడికి బుధవారం అప్పగించినట్లు ఎస్సైఅశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందినగన్నారపు అంజి నెల క్రితం తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసు సిబ్బంది మొబైల్‌ను గుర్తించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు బాధితున్ని పిలిపించి సెల్‌ఫోన్ అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థల సమస్యలు పరిష్కరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కోరారు. రాష్ట్ర గ్రంథాలయ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో రవిచందర్ పాల్గొన్నారు. జిల్లా చైర్మన్లు వారికి కావాల్సిన ప్రోటోకాల్ గురించి గానీ, వారి జిల్లాల్లో గ్రంథాలయాలకు కావలసిన సదుపాయాలు, పుస్తకాలు జిల్లాకి అవసరమున్న గ్రంథాలయాల నిధుల గురించి చర్చించారు. జిల్లా చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు జిల్లాకి కావలసిన నూతన భవన నిర్మాణాల గురించి, జిల్లా ఉద్యోగుల వేతనాలు గురించి, పాఠకులకు అవసరమున్న పుస్తకాల గురించి వారి అవసరాల గురించి వివరించారు. కాగా అన్ని సదుపాయాలు ఎర్పాటు చేస్తామని రియాజ్ హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 జిల్లాల గ్రంథాలయాల చైర్మన్లు, జిల్లా గ్రంథాలయాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలందించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ - ములుగు

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని డీఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు. నూతనంగా డీఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని పీహెచ్‌సీ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ హాల్‌లో బుధవారం నిర్వహించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్ని వచ్చే ఫిబ్రవరి నెలలోపు పూర్తి చేయాలని తెలిపారు. మాత శిశు సంక్షేమ ఆరోగ్యం, పోషకాహార కార్యక్రమంలో గర్భిణులను పరీక్షించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. టీబీ నియంత్రణ చర్యలు చేపట్టాలని, టీబి కేసులను గుర్తించి నమోదు చేయాలని చెప్పారు. సీజనల్ జ్వరాల పట్ల మెరుగైన సేవలు అందించాలన్నారు. పాఠశాలలలోని ప్రతి విద్యార్థికి రక్త పరీక్షలు చేసి ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. ముందస్తు ప్రణాళికలతో ఎనిమియా ముక్తభారత్‌ను విజయవంతం చేయాలని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, డాక్టర్ శ్రీకాంత్, డెమో సంపత్, ఏమో దుర్గారావు, అసంక్రమిక వ్యాధుల సూపర్వైజర్ వెంకటరెడ్డి, తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొంటుంది



కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు

పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనీ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ములుగు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో రాజేందర్‌గౌడ్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేశారని అన్నారు. రైతు భరోసా కూడా నవంబర్ చివరిలోగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేలా, గిట్టుబాటు ధర కల్పిస్తూ, క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా ఇస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, చింతనిప్పుల బిక్షపతి, పల్లె జైపాల్ రెడ్డి, నూనేటి శ్యామ్, గుంటోజు శంకరయ్య అజ్మీర రంజిత్, రాజుయాదవ్, రాజు, సాంబయ్య సాధం జైపాల్, నాగరాజు, రామిరెడ్డి, తులసియ, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం: వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మంగపేట

సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే పని చేస్తుందని ఆ పార్టీ వర్కింగ్ కమిటీ మండల శాక అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని చెరుపల్లి గ్రామంలోని జంగాల వీధిలో నూతన బోరు బావి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాగు నీటి ఎద్దడి గురించి మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించి బోరు బావి మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ సీనియర్ నాయకులు పూజారి వెంకన్న, నరేందర్, ఎంపెల్లి వీరస్వామి లాలయ్య లక్ష్మీనరసింహ స్వామి, కారం సంతోష్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్-ములుగు
గురువారం నవంబర్ 7, 2024 www.navatelangana.com

ఆత్మకూరులో టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-ఆత్మకూరు



మండల కేంద్రంలో బుధవారం టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేష్ టీడీపీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆనాడు రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిన ఘనత, మహిళలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్ దక్కుతుందన్నారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలకు సంక్షేమ నిధి నుండి సభ్యత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. టిడిపి కార్యకర్తలకు గతంలో రెండు లక్షన్నర ఇన్సూరెన్స్ ను రూ.5లక్షలకు చేసిన ఘనత చంద్రబాబు దక్కుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం ,కార్యకర్తల పిల్లలకు స్కూల్లో చదువు కల్పించడం, చదువుకున్న నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ నుంచి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పనకు చేయూతనియడం తెలుగుదేశం పార్టీ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు గోనె మధుకర్, పెండ్లి రమణ,మరిగిద్ది రాజేశ్వరరావు, సిద్దోజ రాజమౌళి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా 'పింగిలి' గెలిపించండి

నవ తెలంగాణ-నడికూడ

పింగిలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించండి మంచి పిఆర్సిని ఇప్పించటమే కాకుండా, ఏకీకత సర్వీస్ రూల్స్ సాధించి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించుటకు పీఆర్టీయూ సంఘం కషి చేయడం జరుగుతోందని పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు కొరుతూ నడికూడ మండ లంలోని కంటా త్మకూర్, కౌకొండ,



నడికూడ, రాయపర్తి, వరికోల్, నార్లాపూర్, చర్లపల్లి ఉన్నత పాఠశాలలలో ప్రచారం నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పని చేస్తు పీఆర్టీయు తరుపున పోటీలో ఉన్న శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడే సంఘం అనేక జీవో లు సాధించిన సంఘం అని అలాంటి సంఘం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోటీ చేయుచున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మన ప్రాంతావాసి, వరంగల్ ముద్దుబిడ్డ, ఉపాధ్యాయుల పక్షపాతి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, హనుమకొండ జిల్లా, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, నన్నేసాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు శంకర్, జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయుల అధ్యాపకుల ప్రొఫెసర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పిఆర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో హసన్ పర్తి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంజెపి, డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల పిఆర్టి టిఎస్ అధ్యక్షులు చాడ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ శాసనమండ నియోజక వర్గ అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పిఆర్‌టిఎస్ అధికారి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. మార్చిలో జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు తన వేసి తనను గెలిపించాలని కోరారు. ఆత్మగౌరవ నినాదంతో పిఆర్ టియు స్థాపించినప్పటి నుండి ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు సాధించిపెట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా పిఆర్ టియు టిఎస్ నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీదర్, ప్రబాకర్ రెడ్డి,సుమాదేవి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ కోసమే కుల గణన

గత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వే ఫలితాలు లేవు

సర్వేతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ బీసీ డిక్లరేషన్ అమలు కోసమే ఈ నెల 6 నుండి 24 వరకు కుల గణన చేపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజకీయ, ఆర్థిక, కుల గణన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని ఇంటి డోర్ కు స్టిక్కర్ అంటించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఎవ్వరు చేయని సాహసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ హామీ అమలు కోసం కులగణన చేపడుతోందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మోడల్‌గా చేపడుతున్న ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరయ్యారని, ఇదే స్ఫూర్తితో మిగిలిన రాష్ట్రాలలో కూడా కుల గణన చేపట్టనున్నట్లు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం సమగ్ర సర్వే చేసిన పదేళ్లలో ఫలితాలు తేలలేదని అపహస్యం చేశారు. మండలంలో 12,611 ఇండ్లలో 95 మంది ఎన్యుమారేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా అధికారులకు సహకరించి సమగ్ర సర్వే చేయాలని సూచించారు. బీసీలకే కాకుండా సబ్బండ వర్గాలకు కూడా సర్వేలో 75 అంశాలను పూర్తి చేయాలని, సర్వేను బట్టి రిజర్వేషన్లు వస్తాయని అన్నారు. ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుపడతాయని అన్నారు. ప్రతిపక్షాల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. సర్వే అధికారులకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, సిడిపిఓ స్వాతి, సూపర్వైజర్ సునీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు వైద్యుల వెంకట రాజిరెడ్డి, శానం కుమారస్వామి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గంటె సదయ్య

నవతెలంగాణ-వేలేరు



అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసి టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గంటె సదయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మండల సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ వేలేరు మండలంలోని ఎంపీపీఎస్ ఎర్రబెల్లి తండా ఉపాధ్యాయురాలు పెద్ది శ్రీదేవి, ఎర్రబెల్లి ఉపాధ్యాయురాలు కే రమాదేవి, ఎంపీపీఎస్ వేలేరు ఉపాధ్యాయురాలు ఏ మాధవి జిల్లా కేంద్రంలోని గౌట్ హైస్కూల్ జులైవాడలో పెద్ది శ్రీదేవి, గౌట్ ప్రాక్టీసింగ్ స్కూల్ హన్మకొండలో ఏ మాధవి, కే రమాదేవిలు అక్రమంగా డిప్యూటేషన్లు పొంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తున్న మండలంలో సర్దుబాటు చేసిన అనంతరం సమీప మండలాలకు సర్దుబాటు చేయాలి. కానీ వారి స్వలాభం స్వార్థం కొరకై పలుకుబడిని ఉపయోగించిపై అధికారుల అండదండలతో పట్టణంలోని హనుమకొండ మండలంలో డిప్యూటేషన్ పొందడం సరైంది కాదన్నారు. వారిని సొంత పాఠశాలలో కానీ, అదే మండలంలో కానీ విధులు నిర్వహించే విధంగా విద్యాశాఖ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని ఎడల హనుమకొండ డిఇవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్య హరిలాల్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా కౌన్సిలర్లు ఎండి అబ్దుల్ సత్తార్, డి సదానందం, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయం

పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

బి నరసింహారావు

విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, తమ అమూల్యమైన ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, విద్యార్థి వీరుల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా శాస్త్రీయ విద్య ,సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ అలువాల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జె.సి.ఎస్) ,శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్ ,దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న లను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు వినయ్, హర్ష బాలు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



వైభవోపేతంగా శివాలయం పున:ప్రతిష్టాపన

ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని శ్రీ పార్వతిదేవి సహిత పంచకూట మహాదేవస్వామి విగ్రహ పున :ప్రతిష్ట కార్యక్రమాలను బుధవారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి భక్తులు మంగళ హారతులు పూజా ద్రవ్యాలతో తరలివచ్చి ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారులు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం గణపతి పూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, మూల మంత్ర జపములు, నీరాజనం వంటి తంతులను నిర్వహించారు. సాయంత్రం జలాధివాసం, క్షీరాదివాసం, రాజో ప్రచారం, తీర్థ ప్రసాద వితరణలు జరిగాయి. గ్రామస్తులు స్వామివారికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఇనగాల సుజిత అమరేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇనగాల ట్రస్ట్ మేనేజింగ్ డాక్టర్ వివేకానంద రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహానదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-శాయంపేట

మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి సహకరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు జక్కుల రఘు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు విన్నవించు కున్నారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షునిగా జక్కుల రఘు ఇటీవల ఎన్నిక కాగా బుధవారం కుల గణన సర్వే ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జిఎస్ఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా రఘు కలిశారు. మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి పరిచయం చేయగా ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. తనవంతు సహకారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చౌటపల్లి సొసైటీ వైస్‌చైర్మన్ మధుసూదన్‌రావు, డైరెక్టర్ వల్లందాసు రంగయ్యలు అన్నారు. మండలంలోని వడ్లకొండ గ్రామంలో బుధవారం చౌటపల్లి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ మాజీ ఎంపిటిసి అత్తి రేవతి, వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్,రైతులు స్థానికులు పాల్గొన్నారు.

ఖానాపురం : ధర్మరావుపేట, బుధరావుపేట, మంగళవారిపేట గ్రామాలతో పాటు మండల కేంద్రంలో మొత్తం నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించామని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఓడిసిఎం ఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ధాన్యాన్ని అమ్ముకోవడానికి వీలుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. నాణ్యమైన వారి ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని వారు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, వైస్ చైర్మన్ దేవినేని వేణు కష్ణ వైస్, సీఈవో ఆంజనేయులు, డైరెక్టర్లు వేములపల్లి సునీత, బుషబోయిన రాజు, మేకల కుమారస్వామి, బుద్దె తిరుపతి, సొంటి లక్ష్మణ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాయపర్తి : రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హమ్య మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూరు, బంధనపల్లి, రాగన్నగూడెం, మైలారం తదితర గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు మంచి చేస్తున్నారని తెలిపారు. సీఎం చేపడుతున్న రైతు అనుకూల పనులకు కార్యకర్తలం గర్విస్తున్నామని చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పండించిన ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు సమ్మయ్య, ఉళ్లేంగుల యాదగిరి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కష్ణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,చెరుకూరి నాగేశ్వర్ రావు, మాధవ రావు, కోతి కళ్యాణ్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



చెకుముకి సైన్స్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి

భవిష్యత్తు శాస్త్రవేత్తలైన విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి వారిలో అంతర్గతంగా దాగి ఉన్న సజనాత్మక శక్తిని వెలికి తయడానికి శాస్త్రీయ ఆలోచనలు పరిశీలన శక్తిని పరిశోధన జిజ్ఞాసను పెంపొందించడానికి చెకుముకి సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని మండల కన్వీనర్ శ్రీరామ సంతోష్ కుమార్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చెకింగ్‌కి సైన్స్ సంబరాల పోస్టర్లు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల చెకుముకి కన్వీనర్, పాఠశాల ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ప్రతి విద్యా సంవత్సరం చెకుముకి సైన్స్ ఉన్నత పాఠశాల స్థాయిలో నవంబర్ 7న మండలంలోని వివిధ యాజమాన్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహించబడతాయని అన్నారు. పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన 8 ,9, 10 వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి పోటీలను నవంబర్ 21న జడ్పీహెచ్ఎస్ నల్లబెల్లి పాఠశాలలో నిర్వహించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ బాబు, అన్నదేవి, బుచ్చన్న, శోభారాణి, కొమరయ్య, జ్యోతి, హేము, వసీం, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన సెక్రటరీ

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యుఎంసీలో ఇటీవల సెక్రటరీగా నియమితులైన లక్ష్మ అలివేలు నగర మేయర్ గుండు సుధారాణిని ప్రధాన కార్యాలయంలో బుధవారం మర్యా దపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సెక్రటరీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ నెల 30న ఎన్ఐటి వరంగల్ 22వ కాన్వకేషన్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎన్ఐటి వరంగల్ 22వ కాన్వకేషన్ ఈ నెల 30న నిర్వహించనున్నట్లు అకడమిక్ డీన్ ప్రొఫెసర్ ఎ. శరత్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి రక్షణ శాఖ కార్యదర్శి, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సమీర్‌వి కామత్ ముఖ్య అతిథిగా విచ్చేస్తూ గ్రాడ్యుయేట్లకు కాన్వొకేషన్ లెక్చర్ అందిస్తారు. డాక్టర్ సమీర్‌వి కామత్1989లో డిఆర్‌డిఓలో చేరి, గత 25 ఏండ్లుగా, వివిధ రక్షణ అనువర్తనాలకు మార్గం సుగమం చేసిన అధునాతన పదార్థాలలో మైక్రోస్ట్రక్చర్-మెకానికల్ ప్రాపర్టీ కోరిలేషన్‌ల ప్రాంతంలో గణనీయమైన కృషి చేశారు. పట్టభద్రులు కాన్వకేషన్ లో పాల్గొనడం కోసం ఇన్స్టిట్యూట్ వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. కాన్వకేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వసతి కల్పించడానికి ఇన్‌స్టిట్యూట్ ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.



ప్రెస్‌క్లబ్‌లో గలాటా సృష్టించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ నయీంనగర్

ప్రెస్‌క్లబ్‌లో గలాటా సృష్టించి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై ప్రెస్‌క్లబ్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళ, బుధవారం ప్రెస్‌క్లబ్‌లో కొందరు జర్నలిస్టులమంటూ ప్రవేశించి ప్రెస్‌క్లబ్ బాయ్‌ని దుర్భాషలాడటమే కాకుండా అక్కడే ఉన్న కోశాధికారి అమర్ ఇదేంటని అడిగినందుకు ఆయనపై సైతం దురుసుగా ప్రవర్తించి అక్కడనుండి వెళ్లిపోయి, నిన్న సాయంత్రం వివిధ సామాజిక మాధ్యమాలలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, జర్నలిస్టులను గౌరవించాలని, పద్ధతి మార్చుకోవాలని డీజేఎఫ్ పేరిట తప్పుడు ప్రకటన చేశారని తెలిపారు. బుధవారం ఉదయం కొందరిని వెంటవేసుకు వచ్చి క్లబ్‌లో హంగామా చేస్తూ మాకు ఇక్కడకు వచ్చే హక్కుంది, మమ్మల్ని అడగటానికి మీరెవరంటూ అక్కడ ఉన్న క్లబ్ బాధ్యులు, పలువురు జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడారని, గౌరవ ప్రదమైన జర్నలిజం వత్తిపట్ల ప్రజల్లో చులకన భావం కలిగేలా ప్రవర్తించే ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదనే నిర్ణయంతో వెంటనే జరిగిన సంఘటనలను గౌరవ పోలీస్ కమిషనర్‌కు వివరించి, సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. నకిలీ విలేఖరుల విషయంలో ఉపేక్షించేది లేదని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీ హెచ్చరించింది.

వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్‌గా సుధీర్‌బాబు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా సుధీర్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన కమిషనర్ జోనా వరంగల్ అడిషనల్ కమిషనర్ పదోన్నతిపై బదిలీ వెళ్లారు. కమిషనరేట్‌లో విధులు నిర్వహించిన ఇ.సుధీర్‌బాబు వర్ధన్నపేట నూతన మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, కౌన్సిలర్లు, స్థానిక పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సమ్మెట సుధీర్, మంచాల రామకష్ణ, తుమ్మల రవీందర్, తోటకూరి రాజమణి, పూజారి సుజాత రఘు, స్థానికులు ఎండీ అన్వర్, కొండేటి సత్యం, శ్రీనివాస్, దేవేందర్, పలువురు పాల్గొన్నారు.



డ్రైవర్లందరికీ రూ. 20,500రూ ఇవ్వాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-వరంగల్

ఆల్ డ్రైవర్లకు రూపాయలు 20,500 ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కార్పొరేషన్ నాయకులు టి ఉప్పలయ్య అన్నారు. వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరంలో వరంగల్ నగర కౌన్సిల్ తీర్మానంతో 452మంది కార్మికులను పారిశుధ్య కార్మికులుగా తీసుకొని, ఒక సంవత్సరం పాటు పని చేయించుకుని, కార్మికులకు ఎక్సెస్ ఉన్నారని పేరుతో 83 మంది కార్మికులను నిర్దా క్షిణ్యంగా పనిలో నుండి తొలగించారని చెప్పారు. ఈ సందర్భంలో మధ్య దళారీలు కార్పొరేషన్ లో పారిశుధ్య పను లలో ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాలు ఇప్పిస్తా మని ఒక్కొక్కరి నుండి రెండు నుండి నాలుగు లక్షల వరకు దండుకున్నారని తెలిపారు.వీరి చేతిలో మోసపోయిన ఈ 83మందికి పని కోల్పోయారు, ఇచ్చిన డబ్బులు తిరిగి రాకుండా అనేక రకాలుగా నష్టపోయిన కార్మికుల ను ఇటీవల కార్పొరేషన్ లో 250 మందిని అదనపు కార్మికులను



తీసుకోవాలని కోరారు. 252లో వీరికి మానవతా దక్పథంతో పని కల్పించాలని అన్నారు.నగర మేయర్ తో మాట్లాడి పరిశీలిస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ నగర కార్పొరేషన్ నాయకులు సింగారపు బాబు, జన్ను ప్రకాష్, బరుపట్ల మహేష్, మారపాక అనిల్, సురేందర్, విజయ్ , ఆరూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సు

రెండు రోజులు తెలంగాణలో శిక్షణ

నవంబర్ 18,19న నిజామాబాద్‌లో నిర్వహణ

సీసీఐ జాతీయ నేతల వెల్లడి

నవతెలంగాణ-నెక్కొండ

భారత వినియోగదారుల సంఘాల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫేడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి వెల్లడించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సీసీఏ ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ స్వగహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జాతీయ సదస్సు వివరాలను వెల్లడించారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూగురుపల్లి శ్రావణ్ కుమార్ తో కలిసి చక్రపాణి జాతీయ సదస్సు కార్యక్రమం లక్ష్యాలను నిర్దేశించారు. తెలంగాణా రాష్ట్రంలో అక్టోబర్ 14 నుండి ప్రారంభమైన 'ఈట్ రైట్ ఫుడ్' అనే అంశంపై మూడు నెలల పాటు నిర్వహిస్తున్న సర్వే, చైతన్యం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18, 19లలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల వినియోగదారుల జాతీయ సదస్సు జరుగుతున్నదన్నారు.చీఫ్ పాట్రన్ డా. అనంత శర్మ డా. అరుణ్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడు యం.సెల్వరాజుల అధ్వర్యంలో జరిగే గవర్నింగ్ కౌన్సిల్ లో వినియోగదారుల హక్కుల పరిరక్షణపై పలు తీర్మానాలు చేయనున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి



సాంబరాజు చక్రపాణి తెలిపారు. ఆహార కల్తీ లేని ప్రభుత్వ విధానాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల భాద్యతలు అనే అంశంపై 19న జరిగే జాతీయ సదస్సులో సూక్ష్మ పోషకాలను అదనంగా కలిపే ఫోర్టిఫైడ్ బియ్యం, వంట నూనెలు, వనస్పతి, పాలు, పాలపొడి నాణ్యతలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఆహార కల్తీ నిరోధక శాఖ, ఐసీడీఎస్,అగ్ మార్క్ , ఔషద నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌ల ముఖ్య పాత్రలపై సదస్సు జరుగనున్నదని సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చర్ల సుదర్శన్ తెలిపారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, అగ్మార్క్ , హాల్ మార్క్ తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనాలనుకొనే ప్రతినిధులు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

11న సుద్దాల అశోక్‌కు స్వర్ణఖంకన ప్రధానోత్సవం

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న స్వర్ణఖంకన ప్రధానోత్సవ సభను జయప్రదం చేయాలని కవి, రచయిత యోచన కోరారు. బుధవారం పట్టణంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యోచన మాట్లాడుతూ జాతీయ కవి సుద్దాల అశోక్‌కు సీనారె అవార్డు ఇవ్వడం తెలంగాణ సమాజమే కాదు యావత్ భారత్ దేశం హర్షించదగిన విషయమన్నారు. 'ఆకుపచ్చ చందమామ నువ్వేలే నువ్వేలే..వంటి అనేక సామాజిక, సినిమా రంగంలో పాటలు రాశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 'పల్లెటూరి పిల్లవాడ..పుసులగాసే మొనగాడా' అనే పాటతో పోరుకు తన పాటతో ప్రాణం పోసిన సుద్దాల హనుమంతు వారసుడిగా పాటే జీవితంగా సినీ రంగంలో ఎనలేని పాటలు రాసి సేవలందిస్తున్న సుద్దాల అశోక్ తేజ ఈ అవార్డును గర్వకారణమన్నారు.11న చిక్కడపల్లిలోని త్యాగరాయగాణ సభలో వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇండియా డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆళ్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆళ్ల సర్ణఖంకన ప్రధానోత్సవ సభకు కవలు, రచయితలు,



కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు తాళ్ల సునీల్, సింగర బోయిన లింగన్న, పడిదం రాజేందర్, బక్కి యాదగిరి, ఉప్పరపల్లి రాజు, గౌరారపు యుగేందర్, ఇజ్జగిరి గణేష్, గుణశేఖర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ వేశారు.. నల్లా కలెక్షన్స్ మరిచారు

- హనుమాన్ వీధి ప్రజలకు అందని నీరు

- నల్ల కలెక్షన్లు ఇవ్వాలని కాలనీవాసుల ఆవేదన

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి శుద్ధమైన నీరు అందించాలని లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని ఎన్నో లక్షలు వెచ్చించి ప్రభుత్వం చేపట్టింది. అనంతరం భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో ప్రజలకు అవసరమైన నీటిని అందించాలని లక్ష్యంతో ప్రత్యామ్నాయ సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి మంచినీటిని అందిస్తుంది. కాగా నిత్య అవసరానికి ముఖ్యంగా ఉపయోగపడే నీరు అందడం లేదని, నల్ల కలెక్షన్లు ఇవ్వలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయుచున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే...మండల కేంద్రంలోని హనుమాన్ వీధిలో గతంలో పైపులైన్ వేశారు. కానీ ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇవ్వడం అధికారులు మరిచారు. కాగా హనుమాన్ కాలనీలో నివసించే సుమారు 10 నుంచి 15 కుటుంబాలకు నల్ల



కలెక్షన్లు ఇవ్వకపోవడంతో అవసరమైన నీరు అందడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి హనుమాన్ వీధిలో ప్రతి కుటుంబానికి నల్లా కలెక్షన్లు ఇచ్చి తాగునీటిని అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



కేజీబీవికి మైక్‌సెట్ వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలకు బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 120వాట్స్ మైక్‌సెట్‌ను బహుకరణ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా, వరంగల్ జీసీడిఓ ఫ్లోరెన్స్, మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ కురువెళ్లి రాజగోపాల్ రావు తదితరులు పాల్గొని మాట్లాడారు. చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని, కష్టపడి చదువుకొని జీవితం లో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. అన్నారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ సెక్రటరీ గంట వేణుగోపాల్,మాజీ అధ్యక్షులు దీకొండ నరసింహ రావు, ఇమిడియేట్ ప్రెసిడెంట్ కొండూరి శివప్రసాద్, డైరెక్టర్ గాదె ఎల్లారాజు, ఇన్నార్వీల్ క్లబ్ మాజీ గవర్నర్ విజయా రాజగోపాల్, సీ సీ ఓ గారే జయరాజ్, కేజీబీవీ సీ ఆర్ టి లు, విద్యార్థినులు పాల్గొన్నారు.



రాయపర్తి గురుకులంలో జోనల్ క్రీడలు

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో ఈ నెల 11, నుంచి 14 వరకు నాలుగు రోజుల పాటు జోనల్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సరిత బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అండర్ 14,17,19 విభాగాల్లో ఖోఖో, వాలీబాల్, పుట్‌బాల్, అథ్లెటిక్స్, కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు. క్రీడోత్సవాల్లో వరంగల్, హన్మకొండ, మహబూబాద్ జిల్లాల నుంచి 14గురుకుల పాఠశాల కళాశాలల 1190మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటారని, సుమారు 90మంది అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతితో పాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ క్రీడల్లో విజేతలు రాష్ట్రస్థాయి గురుకుల క్రీడోత్సవాల్లో పాల్గొననున్నట్లు వారు వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సజన, రమ్య సుధ, కల్పన, వేణు, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే బిక్షపతి పరామర్శ

నవతెలంగాణ-సంగెం

మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ తల్లి మెట్టుపల్లి స్వరూప ఇటీవల మరణించారు.వారి కుటుంబాన్ని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పరామర్శించారు. స్వరూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో కందగట్ల నరహరి, అచ్చ నాగరాజు, మునుకుంట్ల కోటేశ్వర్, గోపతి రవి, మెట్టుపల్లి మల్లయ్య గుండేటి రాజేష్, మునుకుంట్ల శ్రీనివాస్, పులి రాజశేఖర్, మెట్టుపల్లి బాబు, ఏలియా, తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబానికి అండగా గ్రామస్తులు

మృతుని కుటుంబానికి లక్షా ఆరు వేల రూపాయలు అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు అందరూ ఏకమై అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. అజేందర్ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గ్రామంలోని ఉద్యోగ- వ్యాపార వ్యవసాయదారులు, మెపా (ముదిరాజ్ ఎంప్లాయ్ ప్రొఫెషనల్ అసోసియేషన్), బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, భీమండి ఫ్రెండ్స్, భవన నిర్మాణ కార్మికులు కలిసి మృతుని కుమార్తె అంజలి కి పోస్ట్ డిపాజిట్లో లక్ష ఆరు వేల రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు,కలాం ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్, గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులు, కొండ్రెడ్డి సాంబరెడ్డి, రుద్రరాజు, పోగుల అశోక్,కాసాని రవి,కుక్కల రవి,పులి రాజ్ కుమార్,మెపా రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి, నీరటి రాజు,చిరుత వెంకటేశ్వర్లు,దుండి అశోక్, బీమండి మిత్రులు మెరుగు కుమారస్వామి, అందె సత్యం,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికిసాయం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పాశికంటి సహదేవ్ కుటుంబానికి ఆత్మీయ నేస్తం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని ఉచితంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొడిశాల శ్రీనివాస్, ఆబర్ల సాయిలు,సమ్మెట సదాశివుడు, కోదాటి అరవింద్, మహేందర్, పెద్దూరి మహేష్, తూళ్ల కుమారస్వామి, అంబటి ఎల్లస్వామి, పోశాల సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-నల్లబెల్లి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బోలోనిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. నిర్లక్ష్యంగా డీసీఎం వాహనం బ్రేక్ డౌన్ ఇలాంటి సూచికలు అమర్చకుండా రోడ్డుపై వదిలి వెళ్లడంతో చీకట్లో రోడ్డుపై ఉన్న డీసీఎంను గమనించకుండా పల్సర్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో నడుపుతూ వస్తున్న ఇద్దరు వ్యక్తులు మల్లంపల్లికి చెందిన హర్షం రాజేష్, శాయంపేట మండలం నేరేడుపల్లికి చెందిన మంద సాయిరాం (సిద్దు) ప్రమాదవశాస్తూ వ్యాన్‌ను ఢీకొనగా రాజేష్(27) అక్కడికక్కడే మృతిచెందగా సాయిరాంను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై సతీష్ బాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు


నవతెలంగాణ-గీసుగొండ

వాహనాల తనిఖీలు భాగంగా ముగ్గురు గంజాయి విక్రయ దా రులను అరెస్టు చేసినట్టు గీసుగొండ సీఐ మహేందర్ తెలిపారు. గొర్రెకుంట క్రాస్ వద్ద ఎస్సై కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహి స్తుండగా ము గ్గురు వ్యక్తులు అనుమా నాస్పదంగా కనిపించారు. వారిని వెంటనే పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద 1.9 కిలోల గంజాయి లభ్యమయిందని తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.47,500వేలు వుంటుందని, అనంతరం వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

సర్వేలో పద్మశాలి కులాన్ని స్పష్టంగా నమోదు చేయించాలి

మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 6 నుంచి 20 వరకు చేపడుతున్న కుల గణన సర్వేలో పద్మశాలి కులస్తులు అందరూ పద్మశాలి కులా న్ని ఎన్యుమరేటర్లతో స్పష్టంగా నమోదు చేయించు కోవాలని మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో భాగంగా ప్రతి కుటుంబానికి కుల గణన సర్వే చేపడుతుందని అన్నారు. పద్మశాలి కులస్తులందరూ కాలం 7లో నేతకాని, శాల అని రాయించకుండా పద్మశాలి అని నమోదు చేయించాలని సూచించారు. కులం పేరును స్పష్టంగా నమోదు చేయించాలన్నారు. కులగణలలో పద్మశాలి కులస్తుల జనాభా కూడా ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెరిగి అవకాశం ఉంటుందని, దీంతో అర్హులందరికీ రాజకీయ, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మాజీ ఎంపీపీ తెలిపారు.

నవతెలంగాణ
9
మహబూబాబాద్
గురువారం నవంబర్ 07, 2024 www.navatelangana.com

జనగామ

చండిక అమ్మవారికి రూ.2.20 లక్షలతో బంగారు పుస్తెలతాడు బహుకరణ

నవతెలంగాణ -పాలకుర్తి

శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని చండిక అమ్మవారికి బుధవారం 2.20 లక్షల విలువ గల బంగారు పుస్తెలతాడును భక్తుడు బుధవారం సమర్పించినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గోలి వెంకన్న సుజాత, గోలి అరవింద్, భానుప్రియ, చల్లా మనోహర్ భవాని కుటుంబ సభ్యులు చండిక అమ్మవారికి రూ.2,20,000 విలువైన బంగారు పుస్తెలతాడును ఆలయానికి బహుకరించినట్లు ఈవో తెలిపారు. శ్రీసుక్తి విధానేనా పూజ చేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సోమన్న ఆదాయం రూ.31 లక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో వేలంపాట ద్వారా రూ.31 లక్షల 5వేల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో సెల్వాది మోహన్‌బాబు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకునేందుకు నిర్వహించిన వేలంపాటలో గత ఏడాది కన్నా ఈ ఏడాది ఆదాయం ఎక్కువ వచ్చిందని ఈవో తెలిపారు.

మృతుని కుటుంబానికి రూ.61 వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన దూడల సోమన్న (36)ఇటీవల గుండెపోటుతో మరణించగా తనతో పాటు చదువుకున్న పదో తరగతి మిత్రులు రూ.61వేలను మృతుని భార్యాపిల్లలకు బుధవారం అందజేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకపు శేఖర్, దేవర చిన్న సోమయ్య, సంగి మహేష్, కాసాని రాజు, నాయకపు శ్రీనివాస్, బేజగం రవి, భూక్య సోమన్న, దూడల ఉపేందర్, చెరుకు కనకరాజు, బొంత రాజు, మేకపోతుల యాకయ్య, పెద్దగోనీ నరేష్, వాౖరె ఐలయ్య, గనుపాక నరసయ్య, కౖరె ఐలయ్య, భూక్య శంకర్, పానుగంటి నరేష్ ,అక్కల నరేష్, వౖరె కృష్ణ, గానుపాక ప్రభాకర్, బబ్బురి మధు, గూగులోత్ దేవా నాయక్, బోనగిరి చిన్న శోభన్ బాబు, బెజగం సోమయ్య, మానుపాటి ఉపేందర్, బోనగిరి పరుశరాములు, గనుపాక కరుణాకర్, బోనగిరి శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నాయకులకు పీఏసీఎస్ డైరెక్టర్ పరామర్శ..

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రమేష్, సోమన్నల తల్లి అంబటి చంద్రమ్మ ఇటీవల మరణించగా బుధవారం పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత మల్లయ్య, కారు పోతుల మహేందర్, బబ్బూరి నర్సయ్య, ఉడుగు నర్సయ్య, లొడంగి ఎల్లయ్య, జోగు ముత్తయ్య, కారుపోతుల యాకస్వామి, గొడిశాల రాజు, పత్తేపురపు శేఖర్, తోటకూరి మహేష్, చిలుకూరి ఉమేష్, లోడంగి రాజు, ఉప్పుల ప్రకాష్, చింత ప్రవీణ్ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొత్త కుమార్ తండ్రి కొత్త(డప్పు)భిక్షపతి అనారోగ్యంతో మరణించాడు. బుధవారి వారికుటుంబాన్ని పరామర్శించి రూ.2500 ఆర్థిక సాయంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చింతకింది సురేష్, 50 కిలోల బియ్యంగ్రామ తాజా మాజీ సర్పంచ్ కమలాకర్‌రెడ్డి రూ.2వేల ఆర్థిక సాయంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నక్కల రవియాదవ్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్, మరియు తూరి తిరుపతిరెడ్డి, ఇమ్మడి గాల్ రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, రాధాకృష్ణ. మాజీ వార్డు సభ్యులు ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ . మారబోయిన కరుణాకర్, కృష్ణ. అజయ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 10న ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కొడకండ్ల

ఈ నెల 10న మండలంలోని పాకాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని బుధవారం స్థానిక తహసిల్దార్ చంద్రమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జిలకర రవికుమార్ మాట్లాడుతూ పాకాల గ్రామంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డోనాల్డ్ ట్రంప్...

నవతెలంగాణ-బచ్చన్నపేట

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ గెలవడంతో జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ట్రంప్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ,పూలదండ వేసి పూలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్ గ్రామ ప్రజలు అంబాల ఆగయ్య, శ్రీకాంత్, తాటికొండ నరసింహ చారి, యాట రమేష్, మాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌వీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో.. ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆర్‌వీఎం ఆస్పత్రి సహకారంతో ఉచిత మెగా భారీ మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు. ఈసందర్భంగా సుమారు 300 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు ఎఉచితంగా అందించారు. 40 మందికి ఉచిత చికిత్స అందిస్తూ, వారికి కావలసిన ఆపరేషన్ చేయనున్నట్లు ఆస్పత్రి వారు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతావెంకన్న మాట్లాడుతూ ప్రజలు బాగుంటే గ్రామం బాగుంటుందని, ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యమని, రానున్న రోజుల్లో పలు గ్రామాల్లో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయిస్తామన్నారు.

ఈ వేహికల్స్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట



భవిష్యత్తులో ఈ వేకిల్స్‌దే రోజులు రానున్నాయని తహసీల్దార్ భాస్కరరావు ఎస్సై ఎస్‌కే హామీద్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సార్ పెట్రోల్ బంక్ ప్రక్కన కార్తికేయ ఈవెహికల్స్ షోరూమ్‌ను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు పొల్యూషన్ బాధలు ఎక్కువవుతున్నాయని, ప్రతిఒక్కరూ ఈవేహికల్స్‌ని వాడి పొల్యూషన్ తగ్గించాలని కోరారు. ఈకార్యక్రమంలో షోరూం ప్రొప్రైటర్ మహిపాల్ గౌడ్, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇమ్మానియేల్‌రాజ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమారస్వామి మనవడు మణిశంకర్-శ్రీలస్యల వివాహానికి వరంగల్‌లోని కీర్తి గార్డెన్స్‌కి హాజరై నూతన వధూవరులను స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా కుమారుడు యువనాయకులు ఇమ్మానియేల్ రాజ్ బుధవారం ఆశీర్వదించారు. వారి వెంట ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య , మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వడ్లూరి మౌనిక, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సింగపురం దయాకర్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రాజ్ కుమార్, స్టేషన్‌ఘన్‌పూర్ మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, సీనియర్ నాయకురాలు స్టేషన్‌ఘన్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి పద్మ సరిత, జోగు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



సైబర్ మోసాలపై అవగాహన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం ఆదర్శ పాఠశాల కల్వల సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీధర్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలకు మీ తల్లిదండ్రులు ఎలా మోసపోతున్నారో వివరించారు. 100 నెంబర్ గురించి బాలిక సంరక్షణ, మైనర్ వ్యూహాలు, ఫేస్‌బుక్, వాట్సప్ ఇన్‌స్టాగ్రామ్ విద్యార్థులు వాడవద్దని, డీపీ ఫోటోలు ఎప్పుడు కూడా పెట్టవద్దన్నారు. విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకొని ఇతరులకు తోడ్పాడుగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు హెయిర్ స్టయిల్ మార్చుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో మా షీటీం వారు ఎప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని, కావున జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం ఎస్సైని ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయ బందం శాలువాతో సన్మానించారు.

ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడంపై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన, ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్‌ల నుండి 2024 సంవత్సరానికి ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్‌ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈఅవార్డులు నాలుగు విభాగాల్లో ఉంటాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈఅవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎంట్రీకి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు.

కుల గణన సర్వే పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే పట్ల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్పష్టం చేశారు. కుల గణన సర్వేలో భాగంగా బుధవారం పాలకుర్తిలో ఇండ్లను గుర్తించి స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. ఇండ్లకు స్టిక్కరింగ్ అంటించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ మాట్లాడుతూ కుల గణన సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి క్లుప్తంగా సర్వే నిర్వహించాలని సూచించారు. కులగణన సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను పొందుపరచాలన్నారు. కుల గణన సర్వే కొరకు ప్రతి ఇంటికి అంటించే స్టిక్కర్ పై క్రమ సంఖ్య తప్పనిసరి ఉండాలని సూచించారు. కులగణన ఇంటింటి సర్వేలో పూర్తి సమాచారాన్ని కుటుంబ సభ్యుల నుండి తీసుకోవాలని తెలిపారు. కులగణన సర్వే చేస్తున్న సిబ్బందిపై పర్యవేక్షణ ఉండాలని, పర్యవేక్షణ లోపిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. సర్వేకు ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరుకు గల కారణాలను ఎందుకు తీసుకోలేదని ఎంపీడీవోను ప్రశ్నించారు. సర్వే కోసం ఇండ్లను గుర్తించేందుకు పాలకుర్తిలో అంటించిన స్టిక్కర్లపై క్రమసంఖ్య లేకపోవడం పట్ల ఎంపీడీవో రాములు, ఎంపీఓ రవీందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచార్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరణ కోసం షోకాజ్ నోటీసులు అందించాలని ఆదేశించారు. ఇండ్లను గుర్తించేటప్పుడు స్టిక్కర్లను నెంబర్లు లేకుండా అంటించరాదని సర్వే సిబ్బందిని సూచించారు. ఇండ్లను గుర్తించి సర్వే చేసే సిబ్బందికి జాబితా



అందించడం పంచాయతీ కార్యదర్శులదే బాధ్యత అని తెలిపారు. కుల గణన సర్వేలో నిబంధనలకు విరుద్ధంగా సర్వే నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని, సర్వే చేసే వారి పట్ల ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఇన్‌ఛార్జ ఆర్డీవో కె.సుశీల, ఎమ్మార్వో పి.శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, ఏఈఓ జాటోతు రాధిక తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 7 నుంచి జరిగే చెకుముకి సంబరాలను జయప్రదం చేయండి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పథాన్ని వెలికి తీసి, సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడమే చెకుముకి సంబరాలు లక్ష్యమని జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాహితి శ్రీనివాస్ చొప్పరి శ్రీనివాస్ తెలిపారు. చిన్నారులను సైన్స్ లో మేటిగా నిలపడానికి, ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి, అమలు చేస్తూ, విశేషంగా కృషి చేస్తుందని అన్నారు అందులో భాగంగా ప్రతి ఏటా చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహిస్తూ, విద్యార్థులను మండల, జిల్లా రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి అభినందిస్తోందని, సమగ్ర శిక్షణ, తెలంగాణ సహకారంతో, అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించేందుకు జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా పూర్తి ఏర్పాట్లు చేసిందని జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు సాహితీ శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్‌లు తెలిపారు. మొదట పాఠశాల స్థాయిలో నవంబర్ 7న ప్రతిభా పరీక్ష నిర్వహిస్తామని, ఎంపిక చేసిన టీమ్స్ తో నవంబర్ 21న మండల స్థాయి, అందులో ఎంపిక చేసిన టీమ్స్ తో నవంబర్ 28న జిల్లాస్థాయిలో పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. విజేతగా నిలిచిన జట్టును డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్ కేంద్రంగా నిర్వహించే రాష్ట్రస్థాయికి పంపిస్తామని తెలిపారు

ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయంలో ఫిజియోథెరపీ క్యాంపులో దివ్యాంగులు విద్యార్థివిద్యార్థిని, పిల్లలు హాజరయ్యారు. వారికి పండ్లు, బిస్కెట్లు పిల్లలకు అందించారు. అనంతరం 0-18సంవత్సరాల పిల్లలు ఈక్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి బుధవారం క్యాంపు నిర్వహిస్తామని, సద్వినియోగ పరుచుకోవాలనిసూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నిశాంత్‌తోపాటు ఈఈపీఆర్‌పీలు వీరేందర్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణం 14వ వార్డులో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొమ్మరిబోయిన ఉమామహేశ్వరి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం తొర్రూరులోని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ శంకర్ పట్టణ పార్టీ నాయకులు చెకిలేలా మణిరాజ్, తూర్పాటి రవి, పేర్ల జంపా, కుమారస్వామి ఎస్‌కే పాషా, దామోదర్‌రెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

సమత కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు స్థానిక పట్టణ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ రఘునాథరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఎస్సై రాంజీ నాయక్, ఎఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, హరిబ్రహ్మాచారి, కానిస్టేబుల్ నరసమ్మలు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న మాట్లాడుతూ విద్యార్థినులందరికీ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ద్వారా జరిగే ఇష్యులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే ఒక గంటలోపు 1930 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సైబర్ నేరాల నుండి కాపాడవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం వ ఎన్ఎస్ఎస్ పీవో రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై పోరాడిది ఎర్రజెండా

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరళీకృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్

భూమి కోసం, భుక్తి కోసం, పేదరిక విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండా అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరేళ్లి కృష్ణ అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలు జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో సురేష్, సైదులు స్మారక వర్ధంతి సభ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్‌కే బాబన్న అధ్యక్షతన జరిగింది. దీనికి ముందు గ్రామంలో భారీ ప్రదర్శన జరిపి కామ్రేడ్ సురేష్ స్థూపం దగ్గర జెండావిష్కరణ చేశారు. ఈ సభలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాజీలేని పోరాటాలతో ప్రతిఘటించాలని, చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటం బలోపేతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్ రెడ్డి, ఎస్కె మదార్, నున్న అప్పారావు, బానోతు రాంసింగ్, సాంబ, షర్ఫోద్దీన్ రామచంద్రు, ఉపేందర్, అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపన్న పాల్గొన్నారు

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి

జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు తా ళ్లపల్లి రమేష్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూరు



జిల్లాలోని తొర్రూరు మండ లంలో గల ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలలో ఈనెల 7వ తేదీన జనవిజ్ఞాన వేదిక తొర్రుర్ మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహిం చనున్నట్లు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్యగౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే వివిధ పాఠశాలలకు సీల్డ్ కవర్లలో ప్రశ్నాపత్రాలు అందించినట్లు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా సైన్స్ ఉపాధ్యాయులు కలిసి 7 వతేదీ నుండి 8,9,10 వ తరగతి పిల్లలకు ఉదయం 10 గంటల నుంచి పరీక్ష నిర్వహించాలని కోరారు. పరీక్ష అనంతరం ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచినటువంటి వారిని గుర్తించి పాఠశాల నుండి ముగ్గురితో కూడిన బృందాన్ని మండల స్థాయికి ఎంపిక చేయాలన్నారు. ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థులు చిన్నప్పటి నుండే శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకొని సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని, అదేవిధంగా వారిలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని పరీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

రోయింగ్ ఛాంపియన్ షిప్ కి ఎంపికైన హేమంత్ కుమార్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నల్లగొండ హేమంత్ కేరళలో జరిగే ఆలిండియా ఇంటర్ సాయి రోయింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నల్ల గొండ హేమంత్ ఎంపికైనట్లు జేఎస్ టీహెచ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు. నవంబర్ 6వ నుండి 11వ తేదీ వరకు కేరళలో జరగనున్నాయి. హేమంత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని లయోలా అకాడమీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గతంలో పలు జాతీయస్థాయిలో పాల్గొని పతకాలు సాధించాడు. ఇతని ఎంపిక పట్ల లయోలా కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి, కోచ్ ఇస్మాయిల్ బేగ్‌లు అభినందించారు.

నూజివీడు సీడ్స్ సంధ్యతో రైతులకు అధిక దిగుబడి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

నూజివీడు సీడ్స్ వారి ఎన్‌పీ-9359 -9 సంధ్య సన్నరకం వరి విత్తనంతో రైతులు చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని దీనివల్ల రైతుకు రాబడి పెరుగుతుందని నూజివీడు సీడ్స్ సెంట్రల్ తెలంగాణ రీజినల్ ఇన్‌ఛార్జ్ రమణారెడ్డి తెలిపారు. కేసముద్రం మండలం మేగ్యతండాలో (బుధవారం) "మెగా ఫీల్డ్ విజిట్" లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడితో పాటు అగ్గి తెగులును తట్టుకునే శక్తి తో ఖరీఫ్, రబీ రెండు సీజన్లకూ అనుకూలంగా ఉంటుందని, మేగ్య తండాలో 250 ఎకరాల్లో ఎన్‌పీ-9359 -9 సంధ్య" విత్తనం రకాన్ని సాగు చేసినట్లు రమణారెడ్డి చెప్పారు. నూజివీడు సీడ్స్ బృందం, ఎన్‌పీ-9359 -9 సంధ్య" విత్తన రకాన్ని సాగు చేసిన పొలాలకు గ్రామంలోని రైతులను తీసుకెళ్లి, విజయవంతమైన ఫలితాలను చూపించారు. ఈకార్యక్రమంలో దాదాపు 400 మంది రైతులు, నూజివీడు సీడ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆశించిన ఫలితాలు వచ్చి, రైతుల మన్ననలు అందుకోవడంతో రైతులందరి కోసం విత్తనాన్ని ఈ ఏడాది నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చింది. మెగాఫీల్డ్ విజిట్‌కు వచ్చిన రైతులు, ఎన్‌పీ-9359 -9 సంధ్య" విత్తనంతో సాగయిన పొలాల కళను, పైరు ఎదుగుదలను, నిండుగా ఉన్న వరి కంకులను చూసి ఆశ్చర్యపోయారు, ఆనందం వ్యక్తం చేశారు.

సమగ్ర సర్వే ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సర్వే ఇన్‌ఛార్జ్, ఐకెపి ఎపీఎం రాజీవ్, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రజలందరూ సమర్థవంతంగా వినియోగించుకొని మీఇంటి ముందుకొచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరించి సర్వే వివరాలు మొత్తం తెలియజేయాల్సిందిగా ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎన్యుమరేటర్, సురేష్, శ్రీనివాస్, సాంబయ్య సునీత, సరిత, అనసూర్య, కోమలత మురళీ, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన కుటుంబ సర్వే

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో కొనసాగుతున్న సర్వేను బుధవారం మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ పరిశీలించారు. సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. ఎన్యుమరేటర్లలో ఎక్కువ మంది ప్రాథమిక పాఠశాలల టీచర్లు ఉండడంతో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సర్వే చేపట్టారు. సెలవు రోజుల్లో సైతం ఈ సర్వే కొనసాగనుందని, ఇంటికి ఎన్యుమరేటర్ ఎప్పుడు వస్తాడనే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

డెంగ్యూ మలేరియా రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-గూడూరు

అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ లోని డెంగ్యూ మలేరియా రికార్డులను సబ్ యూనిట్ ఆఫీసర్ వి.గోపీచంద్ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగామాట్లాడుతూ మలేరియా రక్తపూతలను తప్పని సరిగా స్టైన్ చేసి మైక్రోస్కోపీ మీద చూడాలన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తలు హౌస్‌టూ హౌస్ సర్వే చేసినప్పుడు ఎవరికైనా జ్వర పిడతలు ఉంటే వారికి సబ్ సెంటర్లలో మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు తప్పకుండా చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి

నవతెలంగాణ-బయ్యారం:

మొక్కలను పెంచడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సీజీఆర్ గైడ్ వై.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాల నందు సీజీఆర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.దేవేంద్రాచారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వై.వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రతి పౌరుడు ఖచ్చితంగా మొక్కలు నాటాలని, అన్ని చెట్ల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్త్‌క్లబ్ మెంబర్ రవీందర్‌నాయక్, అనుదీప్, పాఠశాల ఉపాధ్యాయులు రామేశ్వరరావు, లక్ష్మి నారాయణ, సుధాకర్, దస్తగిరి, శ్రీనివాస్, ధనుంజయ, లక్ష్మయ్య, శేషు, అరుణకుమారి, విజయ, నజీమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -మరిపెడ

పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్టేజి వద్ద జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈవైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు కీర్తి, అశ్విని, సంస్థ సహా కో-ఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్త నసీమా, గ్రూప్ లీడర్లు మునెమ్మ, సుజాత, బుజ్జి, సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-పెద్దవంగర:

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. 'కౌన్సిల్ ఆఫ్ గ్రీన్ రెవల్యూషన్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో 'యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటి, సంరక్షించాలన్నారు. మానవ మనుగడకు ఎంతో కీలకమని చెప్పారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నగేష్, శంకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఘటన ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం



నవతెలంగాణ-గార్ల:

దున్నే వారికే భూమి కావాలని పార్లమెంటరీ వ్యవస్థ ద్వారా ఈ సమాజం మారదని, ప్రతిఘటన పోరాటాలు ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు. న్యూ డెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపు లో భాగంగా అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం పెద కిష్టాపురం గ్రామంలో పాక లింగన్న స్థూపంపై పాక సోమయ్య జెండాను ఎగురవేశారు.అనంతరం పాక సత్యం అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వెంకన్న, వీరన్న, రమేష్, లోకా, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు..